తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రథం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
29 డిసెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 192
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## సంక్రాంతి నుంచి రైతు భరోసా

- సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

**హైదరాబాద్,తరంగాలు**
సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్

-మిగతా 2 లో

# మన్మోహన్ సింగ్ కు తుది వీడ్కోలు







### నిగమ్‌బోధ్ ఘాట్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు

- నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌కడ్
- ప్రధాని మోడీ, మంత్రులు, స్పీకర్ తదితరులు
- కాంగ్రెస్ కార్యాలయం నుంచి ఘాట్ వరకు అంతిమయాత్ర

**న్యూఢిల్లీ,తరంగాలు** ఇక సెలవ్ అంటూ ఆర్థికవేత్త మన్మోహన్ నింగికేగారు. దివంగత మాజీ ప్రధానికి వీడ్కోలు పలికారు. దివికేగిన దివంగత నేతకు ప్రముఖులు కడసారి శ్రద్ధాంజలి ఘటించారు. అనారోగ్యంతో తుదిశ్వాస విడిచిన భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్

-మిగతా 2 లో






## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

- పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్
- తనిఖీలు నిర్వహించి హెచ్చరించిన పోలీసులు

**హైదరాబాద్,తరంగాలు**
నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర పోలీసులు అప్రమత్తం అయ్యారు. పబ్, బార్‌ల, ఈవెంట్ నిర్వహిస్తున్న నిర్వహకులపై నిఘా పెట్టారు. హైదరాబాద్ లోని పబ్బులు, బార్లు, రెస్టారెంట్లు,

-మిగతా 2 లో



## 30 నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

- జనవరి 10 నుంచి 19 వరకు వైకుంఠద్వార దర్శనం
- దర్శనం టిక్కెట్లు ఉన్నవారికే అనుమతి
- 91 కేంద్రాల్లో టోకెన్ల అమ్మకం
- టీటీడి ఇవో శ్యామలరావు వెల్లడి

**తిరుమల,**
తిరుమలలో వైకుంఠఏకాదశి కార్యక్రమాలు ఘనంగా జరుగుతాయి. 2025 జనవరి 10 వైకుంఠఏకాదశి సందర్భంగా 10 రోజుల పాటు అనగా జనవరి 10 నుంచి 19 వతేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో

-మిగతా 2 లో




## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

-ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
-యువతకు హరీష్ రావు పిలుపు
-మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు

**హైదరాబాద్,**
యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి

-మిగతా 2 లో

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు



- ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం
- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

**హైదరాబాద్‌తరంగాలు**
కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని

-మిగతా 2 లో



## మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

- ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం దారుణం
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,**
మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను శనివారం ఢిల్లీ నిగమ్‌బోధ్ ఘాట్ వద్ద నిర్వహించడం వివాదానికి దారి తీసింది. మాజీ ప్రధానిని, సిక్కు సమాజాన్ని నరేంద్ర మోడీ ప్రభుత్వం 'పూర్తిగా అవమానించింది' అని కాంగ్రెస్ అగ్ర నేత

-మిగతా 2 లో

## తెలుగు భాషను కాపాడుకుందాం

- ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం
- తెలుగు భాష ఔన్నత్యం కోసం కృషి చేద్దాం
- భాషా,సంస్కృతులను పరిరక్షించుకోవాల్సిందే
- ప్రపంచ తెలుగు రచయితల మహాసభలో జస్టిస్ ఎన్వీరమణ పిలుపు



**విజయవాడ,తరంగాలు**
'తెలుగు భాషను కాపాడుకుందాం. ఆత్మాభిమానాన్ని పెంచుకుందాం అనే నినాదంతో ఐక్యత చాటేందుకు నలుమూలల నుంచి విజయవాడకు తరలివచ్చిన వారందరికీ వందనాలు' అని సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ

-మిగతా 2 లో

# సంక్రాంతి నుంచి రైతు భరోసా

(మొదటి తరువాయి)

డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైంది వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 30 నుంచి తిరుమలలో అధ్యయనోత్సవాలు

(మొదటి తరువాయి)

వైకుంఠద్వార దర్శనాన్ని ఏర్పాటు చేస్తామని టీటీడీ ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం నిర్వహించిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఆయన భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 30వ తేదీ నుండి అధ్యయనోత్సవాలు ప్రారంభమవుతాయి. ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశికి 11 రోజులు ముందు నుండి శ్రీవారి సన్నిధిలో అధ్యయనోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది

వైకుంఠ ద్వార దర్శనం కొరకు భక్తులు క్యూలైన్లలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా భక్తులకు టైంస్లాట్ టోకెన్లు జారీ చేస్తామని తెలిపారు. ఈ టికెట్లను ( రూ. 300 .. ప్రత్యేక దర్శనం ) ఇప్పటికే ఆన్ లైన్ లో విడుదల చేశామన్నారు. ఇక శ్రీవాణి దర్శన టికెట్లు జనవరి 10న 1500, మిగిలిన 9 రోజులకు 2000 టికెట్లు మరియు గదుల కోటాను డిసెంబరు 23న ఆన్‌లైన్‌లో విడుదల చేసినట్లు డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో తెలిపారు. - ఆన్‌లైన్‌లో దర్శనం బుక్ చేసుకున్న దాతలకు రూ.300/- ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతిస్తారు. సామాన్య భక్తుల సౌకర్యార్థం జనవరి 8 నుండి 11వ తేదీ వరకు దాతలకు గదుల కేటాయింపు ఉండదు. మిగతారోజుల్లో దాతలు యథావిధిగా గదులు బుక్ చేసుకోవచ్చని ఈవో శ్యామలరావు తెలిపారు. తిరుపతిలోని 8 కేంద్రాలలో 87 కౌంటర్లు, తిరుమలలో 4 కౌంటర్లు కలుపుకుని మొత్తం 91 కౌంటర్ల ద్వారా టోకెన్లు మంజూరు చేస్తారు. జనవరి 10, 11, 12 తేదీలకు సంబంధించి మొదటి మూడు రోజులకు జనవరి 9వ తేదీన ఉదయం 5 గం.ల నుండి 1.20 లక్షల టోకెన్లు జారీ చేయాలని టీటీడీ నిర్ణయం తీసుకుంది. జనవరి13 నుండి 19వ తేదీ వరకు ఏ రోజుకారోజు ముందు రోజు భూదేవి కాంప్లెక్స్, శ్రీనివాసం, విష్ణు నివాసంలలో టోకెన్లు జారీ చేస్తారు. సర్వదర్శనం టోకెన్ల కలిగిన భక్తులు తమకు కేటాయించిన సమయానికి తిరుమలకు వచ్చి స్వామివారి దర్శించుకోవాలని విజ్ఞప్తిచేశారు. గోవిందమాల భక్తులు కూడా దర్శన టోకెన్లు పొంది దర్శనానికి రావాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం తిరుపతిలో ఇందిరా మైదానం, రామచంద్ర పుష్కరిణి, శ్రీనివాసం కాంప్లెక్స్, విష్ణునివాసం కాంప్లెక్స్, భూదేవి కాంప్లెక్స్, భైరాగిపట్టెడలోని రామానాయుడు ఉన్నత పాఠశాల, ఎంఆర్ పల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జీవకోనలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అదేవిధంగా తిరుమల స్థానికుల కొరకు తిరుమల బాలాజీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో టోకెన్ కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌంటర్లు ఏర్పాటు చేస్తున్న ప్రాంతాల్లో భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు, బారికేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు కల్పిస్తామని ఈవో తెలిపారు. దర్శనటోకెన్లు గల భక్తులను మాత్రమే తిరుమల శ్రీవారి దర్శనానికి అనుమతిస్తామని తెలిపారు. చంటిపిల్లల తల్లిదండ్రులతో పాటు వృద్ధులు, దివ్యాంగులు, ఎన్ఆర్ఐ, రక్షణ సిబ్బంది తదితర ప్రత్యేక దర్శనాలను ఈ పది రోజులపాటు రద్దు చేయడమైనది.

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు

(మొదటి తరువాయి)

చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాథ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ÷ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు. 'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఏ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది.

## 31న దావత్‌లు బంద్ చేసుకోండి

(మొదటి తరువాయి)

స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పాలని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు.

## మన్మోహన్ అంత్యక్రియల్లో నిర్లక్ష్యం

(మొదటి తరువాయి)

రాహుల్ గాంధీ ఆరోపించారు. ఇతర నేతలకు ప్రత్యేక అంత్యక్రియల ప్రదేశాలు కేటాయించిన సందర్భాలను రాహుల్ ఉటంకించారు.అయితే కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడుతోందని బిజెపి ఆరోపించింది. మన్మోహన్ సింగ్‌ను 'ఎన్నడూ గౌరవించని' కాంగ్రెస్ 'ఆయన మరణం తరువాత రాజకీయాలకు పాల్పడడం శోచనీయం' అని బిజెపి సీనియర్ నేత సుధాంశు త్రివేది అన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి, పివి నరసింహారావు సహా గాంధీయేతర నేతలకు కాంగ్రెస్ ఎన్నడూ సముచిత గౌరవం ఇవ్వలేదని త్రివేది ఆరోపించారు. సింగ్ స్మారకచిహ్నానికి ప్రభుత్వం స్థలం కేటాయిస్తుందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు, సింగ్ కుటుంబానికి కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే వర్తమానం పంపినట్లు హోమ్ మంత్రిత్వశాఖ శుక్రవారం రాత్రి పొద్దుపోయిన తరువాత ఒక ప్రకటన జారీ చేయడం ద్వారా కాంగ్రెస్ ఆరోపణను ఖండించిన తరువాత,సింగ్ అంత్యక్రియలు జరిగిన కొన్ని గంటల తరువాత రాహుల్ ఆ వ్యాఖ్యలు చేశారు. ఖర్గే శుక్రవారం ఉదయం సింగ్ కుటుంబాన్ని సంప్రదించిన పిమ్మట స్మారకచిహ్నం ఏర్పాటయ్యే చోట అంత్యక్రియలు నిర్వహించవలసిందని ప్రధాని నరేంద్ర మోడీకి విజ్ఞప్తి చేశారు. అయితే, ఆ డిమాండ్‌కు ప్రభుత్వం అంగీకరించలేదు. దీనితో 'దేశ తొలి సిక్కు ప్రధాని'ని అధికార బిజెపి అవమానించిందని కాంగ్రెస్ ఆరోపించింది. సింగ్‌ను 'భారత మాత్ర గొప్ప పుత్రుడు, సిక్కు సమాజం నుంచి తొలి ప్రధాని' అని రాహుల్ అభివర్ణిస్తూ, శనివారం నిగమ్‌బోధ్ ఘాట్‌లో అంత్యక్రియలు నిర్వహించడం ద్వారా ప్రస్తుత ప్రభుత్వం ఆయనను పూర్తిగా అవమానించింది' అని ఆరోపించారు. 'ఇప్పటి వరకు మాజీ ప్రధానులు అందరినీ గౌరవిస్తూ, ప్రతి ఒక్కరూ ఏమాత్రం అసౌకర్యం లేకుండా అంతిమ దర్శనం చేసుకుని, శ్రద్ధాంజలి ఘటించేందుకు వీలుగా అధీకృత శ్మశాన వాటికల్లో వారి అంత్యక్రియలు నిర్వహించడమైంది' అని ఆయన తెలిపారు. సింగ్ అత్యధిక గౌరవానికి, స్మారక చిహ్నానికి అర్హుడని రాహుల్ పేర్కొన్నారు. 'దేశ మహోన్నత పుత్రునికి, ఆయనకు గర్వకారణమైన సమాజానికి ప్రభుత్వం మన్నన చూపి ఉండవలసింది అని రాహుల్ అన్నారు.

# మన్మోహన్ సింగ్‌కు తుది వీడ్కోలు

(మొదటి తరువాయి)

అంత్యక్రియలు ముగిశాయి. దిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు పూర్తి చేశారు. కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ పాడె మోశారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, కిరణ్ రిజిజు, కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనా హాజరై మాజీ ప్రధానికి తుది వీడ్కోలు పలికారు. త్రివిధ దళాల అధిపతులు మన్మోహన్‌కు నివాళులర్పించారు. అంత్యక్రియలకు దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హాజరయ్యారు. భూటాన్ రాజు జిగ్మే ఖేసర్ నాంగ్యల్ వాంగ్‌చుక్, విదేశీ ప్రతినిధులు పాల్గొన్నారు. మన్మోహన్ పార్థివదేహాన్ని పార్టీ నేతలు, కార్యకర్తల సందర్శనార్థం శనివారం ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకువచ్చారు. కాంగ్రెస్ నేతలు రాహుల్, సోనియా, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎంపీ మల్లు రవి తదితరులు నివాళులర్పించారు. తర్వాత అక్కడినుంచి నిగమ్‌బోధ్ ఘాట్ వరకు అంతిమయాత్ర కొనసాగింది. ఈ సమయంలో రాహుల్.. మన్మోహన్ కుటుంబం వెన్నంటే ఉన్నారు.92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గురువారం రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా పని చేశారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అంతకుముందు మన్మోహన్ సింగ్ మృతికి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని సతీమణి గురుశరణ్ సింగ్, కుటుంబసభ్యులకు బైడెన్ దంపతులు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈమేరకు వైట్‌హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది.

## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

(మొదటి తరువాయి)

రిసార్ట్‌లపై నిఘా పెంచారు. న్యూయర్ వేడుకలపై రంగంలోకి దిగిన నార్కొటిక్స్ బ్యూరో పోలీసులు.. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో కలిసి తనఖీ చేశారు. వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ కు వినియోగించకుండ చర్యలు తీసుకోవాలని యజమానులకు ఆదేశించారు. డ్రగ్ ఫ్రీ వేడుకలు నిర్వహిస్తామని వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నారు. బంజారాహిల్స్ పరిధిలోని టాస్, హోయిస్ట్, పార్క్ హయత్, లీలా హైదరాబాద్ స్టార్ హోటల్ అండ్ బార్‌లలో తనిఖీలు చేశారు. ఉప్పల్ పరిధిలోని వేవ్ పబ్, రాజేంద్ర నగర్‌లోని సిలెబర్ టెర్రేస్ కిచెన్‌లో తనిఖీలు చేపట్టారు. ఫిల్మ్ నగర్ లోని మూన్ ౹÷న్ పబ్, జూబ్లీహిల్స్ లోని పలు పబ్బులు, బార్లలో తనిఖీలు చేశారు. సరూర్ నగర్ పరిధిలోని అర్బన్ బీట్స్, నైన్ ఓ నైన్, 1634ఈస్ట్ బార్, మోకిల పరిధిలోని రిసార్టులు, బార్లలో తనిఖీలు చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి పరిధుల్లోని పబ్బులు బార్లలో పోలీసులు తనిఖీ చేసిన వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకున్నారు.పబ్బులలో డ్రగ్స్ దొరుకితే సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సమయం ఇచ్చిన ప్రకారమే పబ్‌లు నిర్వహించాలని తెలిపారు. మందు సప్లై కూడా సమయం పాటించాలని సమయానికి మించి మందులు సప్లై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకోకుండా పబ్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఏమాత్రం అలసట నిర్వహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలన లక్ష్యం గా ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ను కట్టడి చెయ్యడం లో ఎక్సైజ్ శాఖ బాగా కృషి చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించామన్నారు. పబ్స్ పై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని, గంజాయి నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ ధూల్ పేట్ నిర్వహించామన్నారు.

## తెలుగు భాషను కాపాడుకుందాం

(మొదటి తరువాయి)

తెలుగు రచయితల ఆరో మహాసభల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు.'తెలుగు భాషా, సంస్కృతిని పరిరక్షించుకున్నప్పుడే మనం గొప్పవారమవుతాం. జాతి మనుగడకు, వికాసానికి ధైర్యం కావాలి. భాష లేకపోతే.. ఎన్ని ఉన్నా చరిత్ర లేని అనాథలం, అక్షరం లేని అభాగ్యులం అవుతామన్నారు. విశ్వవ్యాప్తంగా ఉన్న తెలుగువారు మన సంస్కృతి, భాషను మరిచిపోకూడదని.. తెలుగు జాతి కీర్తి ప్రతిష్ఠలు నిత్యం వెలుగొందాలని కోరుకునే వ్యక్తిని నేను. తెలుగు భాషను దేశంలో వంద మిలియన్లకు పైగా మాట్లాడతారు. తెలుగుభాష పలుకుబడి వినసొంపైనది. అది సంగీతంలా ఉంటుంది. సామాన్య ప్రజలు కూడా కవితా ధోరణిలో మాట్లాడగలిగే అందమైన భాష తెలుగు. ఇంత అద్భుతమైన మన తల్లి భాష తెలుగును.. వ్యాపార, రాజకీయ ప్రయోజనాల కోసం వేరే భాష, సంస్కృతి వచ్చి కొల్లగొట్టడాన్ని మనం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించరాదన్నారు. మన సంస్కృతి, భాష చిరకాలం నిలిచి ఉండేలా.. శ్రీశ్రీ, ఆరుద్ర, విశ్వనాథ సత్యనారాయణ, సినారెలాంటి గొప్ప కవులు, రచయితలు.. భానుమతి, సూర్యకాంతం, జమున, సావిత్రి, గుమ్మడి, జగ్గయ్య, అక్కినేని, ఎన్టీఆర్, రేలంగి, ఎస్వీఆర్, ఘంటసాల, మంగళంపల్లి బాలమురళీకృష్ణ, ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఇలా ఎందరెందరో దిగ్గజాల ఘనమైన వారసత్వం మనది. ఈ వారసత్వం మరవకండి. మీరు గుర్తుంచుకోండి.. మీ పిల్లలకు గుర్తు చేయండి. 'భాష అనేది భావ వ్యక్తీకరణకు ఒక సాధనం. ప్రస్తుత కర్తవ్యం అభివృద్ధితోపాటు.. భాషా సంస్కృతులను మనం రక్షించుకోవాలన్నారు. 'ఎన్టీఆర్ వల్ల తెలుగు భాషకు.. ప్రజలకు గౌరవం పెరిగింది. ప్రభుత్వ అవార్డులకన్నా.. సమాజాన్ని మేల్కొలిపే రచనలే మిన్న. తెలుగును పరిపుష్టం చేసేలా ప్రభుత్వాలు ఆలోచించాలి. పత్రికలు, ఛానళ్లు తెలుగు అభివృద్ధికి పాటుపడాలి. తమిళనాడు తరహాలో మన పాలకులూ భాషాభివృద్ధికి కృషి చేయాలి. తెలుగుకు మద్దతిచ్చేవారికే ఓటు అని ప్రజలతో చెప్పించాలి. అలా చెప్పిస్తేనే.. మాతృభాష అభివృద్ధి, వైభవం దక్కుతుంది' అని జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. 'తెలుగు తల్లి ముద్దుబిడ్డ, మహోన్నత వ్యక్తి, తుది శ్వాస వరకూ తెలుగు భాష, సంప్రదాయాల పరిరక్షణ కోసం పోరాడిన యోధుడు రామోజీరావు సభా వేదిక నుంచి మిమ్మల్నందర్నీ చూస్తుంటే.. యావత్ తెలుగు ప్రపంచం నా ముందు సాక్షాత్కరిస్తోందని అన్నారు. తెలుగు భాష కీర్తి పతాకను ఎగుర వేసెలా సభలు నిర్వహిస్తున్న అందరికీ తెలుగు బిడ్డగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# చింతల్ భాగ్యరధి జూనియర్ కాలేజ్ విద్యార్థుల గెట్ టుగెదర్






**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని భాగ్యరధి జూనియర్ కాలేజ్ 2024-2025 బ్యాచ్ 1వ,2వ సంవత్సరం విద్యార్థుల ఆధ్వర్యంలో ఎన్ ఆర్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్, గాంధీనగర్‌లో గెట్ టుగెదర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్, డైరెక్టర్ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు జీవిత లక్ష్యాలు కెరీర్ సాధన విజయవంతమైన జీవితాన్ని నిర్మించుకోవడానికి సరైన మార్గదర్శకత్వం అందించారు. ఇతర డైరెక్టర్లు విద్యార్థులకు పలు మేధోభరితమైన వ్యక్తుల విజయ గాథలను వివరించి ప్రేరణ నిచ్చారు. ముఖ్య అతిథులుగా నల్ల జై శంకర్ గౌడ్,రమేష్ బాబు,రామకృష్ణ,గోవింద రెడ్డి హాజరై విద్యార్థులు, సిబ్బందిని ప్రోత్సహిస్తూ స్పూర్తిదాయక ప్రసంగాలు చేశారు. రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన టాపర్లను ప్రత్యేకంగా సత్కరించి, వారి తల్లిదండ్రులను గౌరవించారు.

**ప్రతిష్టాత్మక ప్రోత్సాహకాలు:**
రాబోయే నీట్ 2025-2026 పరీక్షలో 5000 లోపు ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ. 25,000 నగదు బహుమతి అందజేయనున్నట్లు ప్రకటించారు. 1వ,2వ సంవత్సరం ఫలితాల్లో టాపర్‌గా నిలిచిన విద్యార్థులకు ఫీజు మాఫీ చేయనున్నట్లు తెలియజేశారు.

**సాంస్కృతిక కార్యక్రమాలు:**
కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధ్యాహ్న భోజనం తర్వాత సాయంత్రం వరకు ఈ కార్యక్రమం సందడిగా కొనసాగింది. ఈ కార్యక్రమం విద్యార్థులలో కొత్త ఉత్సాహాన్ని నింపి, వారి విజయానికి దారితీసేలా మారిందని అందరూ అభినందించారు.

# ప్రజలకు పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టు పని చేయాలి






**-వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఏసీపీ అంబటి నరసయ్య**

**వర్ధన్నపేట ప్రతినిధి ,28డిసెంబర్,తరంగాలు :**
ప్రజల్లో పోలీసులపై ఉన్న నమ్మకానికి తగ్గట్టుగా పని చేయాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నరసయ్య సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ ను ఏసీపీ నరసయ్య తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది కిట్లను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ తనిఖీల్లో



పెండింగ్ కేసులు,నిందితుల అరెస్ట్,రౌడీ షీటర్ల వివరాలు,రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు,కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు,వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలు,పోలీస్ స్టేషన్ రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు ప్రజాసేవ చేయడానికి ముందు ఉండాలి సూచించారు. పోలీస్ స్టేషన్ కు పిర్యాదు వచ్చిన వెంటనే స్పందించాలని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులను గౌరవిస్తూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ శ్రీనివాస్,ఎస్ఐ లు భూక్యా చందర్,మెరుగు రాజు గౌడ్,పోలీస్ కానిస్టేబుళ్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**- బి ఎల్ ఆర్**



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్ 28(తరంగాలు):**
మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 25 వ వార్డుకు చెందిన పుట్ట సంధ్య కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ధ్వర్యంలో శనివారం 25 వ, వార్డ్ ఇంచార్జ్ గోదాల జానకిరామ్ రెడ్డి చెక్కును పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఎం సహాయ నిధి కింద చెక్కులు పొందిన లబ్ధిదారులు మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే సీఎం రేవంత్ రెడ్డి చాలా మెరుగైన పాలన అందిస్తూ సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్న కొద్ది కాలంలోనే ఆపద్బాంధవుడు లాగా అతి త్వరలో చెక్కులు ఇవ్వడం జరిగిందనీ,ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి మరియు మిర్యాలగూడ ఎమ్మెల్యే కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొన్న

**-పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర**



**ఢిల్లీ,28డిసెంబర్,తరంగాలు:**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,కే.ఆర్.సురేష్ రెడ్డి,దీవకొండ దామోదర్ రావులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావుతో కలిసి దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరై ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు. ఆధునిక భారత నిర్మాత మన్మోహన్ సింగ్ గురువారం మృతి చెందగా,ఆయన అంత్యక్రియలు ఢిల్లీ నిగాంబోధ్ ఘాట్ వద్ద జరుగుతున్నాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కే.టీ.రామారావుతో ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావులు హాజరై దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజురైన మొత్తాన్ని బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ల సీఎం సహాయనిధి మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. దుండిగల్ మున్సిపాలిటీ, 130 , 125, 126 డివిజన్ల లోని చెందిన వాసులు పి. సుజాత,వెంకమ్మ, క్రిష్ణ , షేక్ నూరిస్సా, శ్రీలత 60,000రూ, నరేష్ 40,000, రూ లలిత లకు 47,500/-మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, డా.ఆవిజే జేమ్స్, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, గణేష్, బుయ్యని శివ,ఎస్ శ్రీధర్ రెడ్డి, పండరి రావు, ఎండీ లాయక్, సంతోష్ ముదిరాజ్, ప్రసాద్, నాగి రెడ్డి, హరి, నాగరాజు, ఉస్మాన్, రంగయ్య, షఫీ, భాస్కర్ రెడ్డి, కరణ్ తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పిజెఆర్

**-మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే నివాసం వద్ద పి జనార్దన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన శ్రీశైలం గౌడ్. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... పిజెఆర్ కార్మిక నాయకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మంత్రిగా పనిచేశారు.. ఖైరతాబాద్ నియోజకవర్గంలో నుండి ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి... అనునిత్యం ప్రజల కోసం పరితపించే నాయకుడు పిజెఆర్ అని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వారి సేవలను గుర్తు చేసుకున్నారు...ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగు నూరి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ బొంగు నూరి ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్ ఎం రాము గౌడ్, మాజీ సర్పంచ్ యాదిరెడ్డి, మాజీ సర్పంచ్ యాదగిరి, ముత్యం రెడ్డి, పరశురాముల గౌడ్, కుమార్ యాదవ్, మల్లేష్ యాదవ్, కోటీశ్వరరావు, సదానంద్, రాహుల్, విజయ్ గౌడ్, సురేష్, వెంకట్ రెడ్డి, మురళి, నియోజకవర్గం ప్రజలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## బాక్స్ క్రికెట్ ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**తరంగాలు కుత్బుల్లాపూర్**
కుత్బుల్లాపూర్ నియోజవర్గం పరిధిలోని కూన కృష్ణా మహాలక్ష్మి నగర్, మెట్కాన్ గూడలో వివిఎం బాక్స్ క్రికెట్ ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్. అనంతరం అక్కడున్న యువకులతో మాట్లాడుతూ... క్రీడల వల్ల యువకుల శరీరానికి వ్యాయామం జరుగుతుంది.. కాబట్టి ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే తెలిపారు...ఈ కార్యక్రమంలో యువజన నాయకుడు బుచ్చిరెడ్డి, నిర్వాహకులు వెంకటేష్,యాదయ్య ఆంజనేయులు, శ్రీనివాస్,నాగరాజు, శ్రీధర్,రఘుపతి రెడ్డి, రాధాకృష్ణ, ధనిష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్తులో సమీక్ష సమావేశం






**ఆలేరు ఆర్సీ,డిసెంబరు28(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశం ప్రత్యేక అధికారి రాజారాం సారధ్యంలో నిర్వహించడమైనది.ఈ సమావేశంలో ఎంపీడీవో జె రాములు నాయక్ ,ఇంచార్జీ ఎంపిఓ ఎల్మినేటి లోకేశ్వర్ రెడ్డి,ఉపాధి హామీ ఏపీఓ బి రమేష్ గౌడ్, ఏపీఎం పక్కీరయ్య, మండల స్థాయి అధికారులు ఇట్టి సమీక్ష సమావేశానికి హాజరైనారు.

## 51 వ ఉభయ తెలుగు రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటక పోటీలు

**-మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 22 నుండి 26వరకు నాటక పోటీలు**
**-భారతీయ నాటక కళా సమితి అధ్యక్షులు మహ్మద్ అఫ్సర్**




**వర్ధన్నపేట ప్రతినిధి ,28డిసెంబర్,తరంగాలు :**
భారతీయ నాటక కళా సమితి వర్ధన్నపేట ఆధ్వర్యంలో 51వ ఉభయ తెలుగు రాష్ట్ర స్థాయి ఆహ్వాన నాటక పోటీలు నిర్వహిస్తున్నట్లు కళా సమితి అధ్యక్షులు మహ్మద్ అఫ్సర్ ఒక ప్రకటనలో శనివారం తెలిపారు.మహా శివరాత్రి సందర్భంగా ఫిబ్రవరి 22నుండి 26వరకు నాటక పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.నాటక పోటీలల్లో గెలుపొందిన విజేతలకు మహా శివరాత్రి రోజున ప్రముఖ రాజకీయ,సినీ ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. నాటక పోటీలలో భాగంగా చివరి రోజున నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాల్లో జానపద, కూచిపూడి,దేశభక్తి,పౌరాణికం వంటి ప్రదర్శనలో పాల్గొనదలచిన ఔత్సాహికులు తమ పేర్లను కళా సమితి కార్యదర్శి పెద్దూరి సంజీవ రావు సెల్ నంబర్ 9492642301 ను సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు.

## ఎల్లక్కపేటలో రోడ్డుపై బైటాయించి పత్తి రైతుల ఆందోళన



**చెన్నూరు, డిసెంబర్ 28. (తరంగాలు)**
సీసీఐ అధికారులు, పత్తి మిల్లు యజమానులు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తూ, తమ పత్తిని పత్తిమిల్లుల్లో కొనుగోలు చేసే ప్రయివేట్ వ్యక్తులకు అమ్ముకునేలా చేస్తున్నారని శనివారం రోజున మండలంలోని ఎల్లక్కపేట గ్రామంలో రోడ్డుపై బైటాయించి పత్తి రైతులు ఆందోళన చేశారు. సీసీఐ, మార్కెట్ అధికారులు పత్తి మిల్లు యజమానులతో చేతులు కలిపి తమను నట్టేట ముంచుతున్నారని, తాము పండించిన పత్తికి మద్దతు ధర చెల్లించడం లేదని, సీసీఐ అధికారులు జిన్నింగ్ మిల్లు యజమానులు తేమ పేరుతో మరియు తూకంలో మోసం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో దళారుల వ్యవస్థ రైతుల పాలిట శాపంగా మారిందని అధికారులకు లంచాలు ఆశ చూపి తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని, రైతులను పట్టించే నాయకులే కరువయ్యారని మరో ఆవేదన వ్యక్తం చేశారు, స్థానిక ఎమ్మెల్యే చొరవ చూపి దళారుల నుండి రైతులను కాపాడాలని వారు తమ గోడును విన్నవించారు. అనంతరం విషయం తెలుసుకున్న చెన్నూరు మార్కెట్ కమిటీ సెక్రటరీ ఆంజనేయులు, ఎస్సై సుబ్బారావు సంఘటనా స్థలానికి చేరుకొని, రైతులను సర్ది చెప్పడంతో వారు ఆందోళన విరమించారు. తేమ పేరుతో కోతలు విధిస్తూ, రైతులను నిలువు దోపిడీ చేస్తున్నట్లు గత కొద్ది రోజులుగా రైతులు ఆందోళనలు చేస్తున్నా సంబంధిత అధికారులు, నాయకులు స్పందించకపోగా స్థానికులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు.

# నిజాంపేట్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం

**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్.**



**తరంగాలు కుత్బుల్లాపూర్**
నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 15వ డివిజన్ లో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గాజుల సుజాత పత్తి కుంట చెరువు వద్ద దోబీ ఘాట్ నిర్మాణము, క్రిస్టియన్ గ్రేవ్ యార్డ్ లో ప్రహరీ గోడ, బోర్ వెల్ వసతి, ఎస్ ఆర్ జూనియర్ కాలేజ్ నుంచి సాయిబాబా దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణము, చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు వంటి వసతులను కల్పించాలని ఎమ్మెల్యే ను కోరారు. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో ఎంతో అభివృద్ధి పరిచామని, రానున్న రోజుల్లో కూడా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో మౌలిక వసతుల కల్పనకు అధిక నిధులు కేటాయించి కుత్బుల్లాపూర్ నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాము. క్రిస్టియన్ ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి వెంటనే పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కమిషనర్ షాప్ ఇవ్వాలి, డిప్యూటీ ఎమ్మార్వో ప్రభుదాస్, బిఆర్ఎస్ పార్టీ ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు బాలాజీ నాయక్, రవికిరణ్, ఆగం రాజు, బొర్ర దేవి చందు ముదిరాజ్, ఏఈ ప్రవీణ్, వాటర్ వర్క్స్ డీజీఎం చంద్రమౌళి, మేనేజర్ సౌమ్య, ఎన్విరాన్మెంటల్ ఏఈ సూకృతా రెడ్డి, సర్వేయర్ లక్ష్మి, వివిధ శాఖల అధికారులు , పలు డివిజన్ల అధ్యక్షులు, స్థానిక నాయకులు, స్థానిక బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షలో పనిచేస్తున్న వారిని రెగ్యులర్ చేయాలి






**-23 రోజులుగా ఆందోళన చేస్తున్న పట్టించుకోని ప్రభుత్వం**
**-మీ పోరాటానికి బి.ఆర్.టి యు. సంపూర్ణ మద్దతు**
**-జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు**

**నర్సంపేట ఆర్సి,డిసెంబర్ 28, తరంగాలు:**
గత23 రోజులుగా తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. శనివారం వారు చేస్తున్న సమ్మె శిబిరాన్ని బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు సందర్శించి వారికి బి ఆర్ టి యు మద్దతుగా ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా గోనె యువరాజు మాట్లాడుతూ విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని అప్పటివరకు పే స్కేల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.2023 ఆగస్టు నెలలో ఇప్పటి ముఖ్యమంత్రి టీపీసీసీ అధ్యక్షుని హోదాలో ఉన్నప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఆ ఊసే లేదు అన్నారు.ప్రభుత్వ టీచర్లతో సమానంగా టెట్టు క్వాలిఫై అయ్యి బీఈడీ పూర్తి చేసి 12 సం.ల నుండి పనిచేస్తున్నారని సమగ్ర శిక్ష ఉద్యోగులందర్నీ విద్యాశాఖలో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు,ఆరోగ్య బీమా 10 లక్షలు సౌకర్యం కల్పించాలని, కొత్తగా విద్యా శాఖలో నియామకాలు నిర్వహిస్తే అట్టి నియమాకంలో వెయిటేజీ ఇవ్వాలని కోరారు. గత 23 రోజుల నుండి నిరాహార దీక్ష చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం బాధాకరమని ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం వీరు చేస్తున్న ఆందోళన కళ్ళకు అగుపడుతలేదా అని ప్రశ్నించారు.భవిష్యత్తులో వారు నిర్వహించే ఆందోళన పోరాటాలకు పరోక్ష ప్రత్యేక సహకారం బి ఆర్ టి యు. సంఘం వైపు నుండి సంపూర్ణ మద్దతు ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు శ్రీధర్, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పాషా, నాయకులు రమేష్,రాజకుమార్, అన్నపూర్ణ, కవిత,రజిత, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని అన్ని జాతీయ రహదారుల పై సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలి.

**-మున్సిపాల్టీ లలో రోడ్ల ప్యాచ్ పనులు పూర్తి చేయాలి.**
**-జాతీయ రహదారుల పై బ్లాక్ స్పాట్ లు గుర్తించాలి.**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట, జిల్లాబ్యూరో,తరంగాలు**
శనివారం వెబెక్స్, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రోడ్ల భద్రత పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. గత నెలలో జరిగిన సమావేశం లో జిల్లాలో ని అన్ని జాతీయ రహదారు లపై గుర్తించిన బ్లాక్ స్పాట్స్ పై తీసుకున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్ డి ఓ సూర్యాపేట వేణుమాధవ్ మాట్లాడుతూ పిల్లలమర్రి నుండి ఈనాడు అఫిస్ వరకు బ్లాక్ స్పాట్స్ గుర్తించటం జరిగిందని అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రమాదాలు అధికంగా జరిగే 22 లొకేషన్స్ లో సైన్ బోర్డ్ లు, డంబెల్ స్టిక్స్ ఏర్పాటు చేయవలసి ఉంది కానీ 4 లొకేషన్స్ లలో మాత్రమే ఏర్పాటు చేసారని మిగిలిన లొకేషన్స్ లలో త్వరగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఖమ్మం బైపాస్ సర్వీస్ రోడ్లలో స్పీడ్ బ్రేకర్స్, ర్యాంప్ లు ఏర్పాటు చేయాలని ఖమ్మం జాతీయ రహదారి అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం నుండి సూర్యాపేట యన్ ఎచ్ 365B అన్ని భద్రత చర్యలు ఒక నెల రోజులలో పూర్తి చేస్తామని డి ఈ రాహుల్ తెలిపారు.అన్ని జాతీయ రహదారులపై తీసుకున్న భద్రత చర్యలకి సంబందించిన వివరములను సమర్పించాలని సూచించారు. జనగాం క్రాస్ రోడ్డు లో జరుగుతున్న పనుల వల్ల ప్రజలకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ డైవర్శన్ చేయాలని సూచించారు. కోదాడ జాతీయ రహదారి యన్ ఎచ్ 67 వద్ద గల అప్రోచ్ రోడ్డు మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకి సూచించారు. కోదాడ - మిర్యాలగూడ రోడ్డు లో గోవిందాపురం వద్ద అలాగె మరకొన్ని మలుపుల వద్ద సైన్ బోర్డులు, లైటింగ్ లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న అంతర్గత రోడ్ల మరమ్మతుల పనులన్నీ త్వరగా పూర్తి చేయాలని అలాగే మున్సిపల్ కమిషనర్ ల పరిధిలో గల రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. చేపట్టిన పనులపై నివేదిక అందజేయాలనీ కలెక్టర్ ఈ ఈ ఆర్ & బి సీతరామయ్య కూ సూచించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస రాజు,ఆర్ అండ్ బి ,యన్ ఎచ్ I,యన్ ఎచ్ అధికారులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# దారి తప్పుతోన్న ఖాకీలు..

## -వివాహేతర సంబంధాలతో ప్రాణాల మీదకు..



**సూర్యాపేట జిల్లాబ్యూరో,డిసెంబర్ 28,తరంగాలు**
పోలీస్ శాఖలో విధి నిర్వహణలో రాణించాల్సిన అధికారులు అక్రమ బంధాల్లో రాణిస్తున్నారు. గౌరవ కీర్తి పతకాలు అందుకోవాల్సిన వారు కుటుంబీకులకు రెడ్ హ్యాండెడ్ గా దొరికి రచ్చకెక్కుతున్నారు. భార్య నుంచి విడాకులు కావాలంటూ ఒకరు.. కింది స్థాయి ఉద్యోగులతో రాసలీలలతో మరొకరు.. సహ ఉద్యోగులతో అక్రమ సంబంధాలతో ఇంకొకరు.. ఇలా పోలీస్ శాఖ ప్రతిష్టను దిగజారుస్తున్నారు. పరువుకు బయపడి బయటకురాని ఘటనలు మరెన్నో.. ఒంటరి మహిళ బాధితురాలై స్టేషన్ మెట్లు ఎక్కితే అంగబలంతోనో.. అధికార దర్పంతోనే లొబర్చుకున్న ఘటనలు మరికొన్ని.. ఏది ఏమైనా కొందరు అధికారుల తీరుతో పోలీస్ శాఖ అప్రతిష్టపాలవుతోంది. బుధవారం జరిగిన ఘటనతో పోలీస్ శాఖ ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కామారెడ్డి జిల్లా పరిధిలోని బిక్నూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై, లేడీ కానిస్టేబుల్, కంప్యూటర్ అపరేటర్ చెరువులో దూకి అత్మహత్యకు పాల్పడ్డారు.

**పోలీస్ శాఖలో జరిగిన కొన్ని ఘటనలు..**
వరంగల్ కమిషనరేట్ పరిధిలో ఓ సీఐ, ఎస్సైని అప్పటి ఐజీ రంగనాథ్ సస్పెండ్ చేశారు. గీసుగొండ సీఐ, దామెర ఎస్సై మధ్య అక్రమ సంబంధం బయటపడటంతో వారిని సస్పెండ్ చేశారు. సుబేదారి పీఎస్ ఎస్సై వేధింపుల కేసులో యువతిని కేసు విత్ డ్రా చేసుకోవాలంటూ ఒత్తిడి చేశాడు. ఈ విషయం అప్పటి ఐజీ రంగనాథ్ కు తెలియడంతో సస్పెండ్ చేశారు.కొమురవెల్లి పీఎస్ లో ఏడాదిన్నర కింద అక్కడే పని చేస్తున్న ఎస్సై భార్య, తల్లిదండ్రులతో కలిసి స్టేషన్ ఎదుట అందోళన చేసింది. తన భర్త వేరే మహిళతో కాపురం చేస్తున్నాడని, తన పిల్లలను కూడా తన వద్దకు పంపడం లేదని బైఠాయించింది.జవహర్ నగర్ ఎస్సైపై సతీష్ అనే వ్యక్తి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. తన భార్య విడాకులు ఇవ్వాలని ఒత్తిడి చేస్తోందని, ఎస్సైకి తన భార్యకు అక్రమ సంబంధం ఉందని, ఎస్సై క్రెడిట్ కార్డు సైతం తన భార్య వద్ద ఉందని తెలిపాడు.మహబూబ్ నగర్ సీసీఎస్ లో పని చేస్తున్న సీఐపై ఓ కానిస్టేబుల్ దాడి చేశాడు. అక్రమ సంబంధం విషయంలోనే కానిస్టేబుల్ సీఐపై దాడి చేశారని పోలీసు వర్గాలో చర్చించుకున్నారు. లిలిజగిత్యాల జిల్లా వనపర్తి రూరల్ ఎస్సై వివాహిత మహిళతో ఉండగా, కొత్తకోటకు చెందిన ఆమె భర్త ఇద్దరిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నాడు.

**ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలపై కన్ను..**
పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన మహిళల పట్ల కొందరు అధికారుల తీరు కూడా చర్చనీయాంశమవుతోంది. బాధిత మహిళలకు ఫోన్లు చేస్తూ, మెసేజులు, అశ్లీల వీడియోలు పంపిన ఘటనలు ఉన్నాయి. కానీ బయటకు రాని ఘటనలు కూడా చాలా ఉన్నాయి. ఇలా పోలీస్ శాఖకు చెందిన అధికారులు అక్రమ బంధాల కేసులో పట్టుబడుతున్నారు. ఇటీవల కాలంలో జరిగిన ఘటనలు ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. ఉన్నతాధికారులు దృష్టి సారించాలి పోలీస్ శాఖలో జరుగుతున్న అక్రమ బంధాలు, మహిళల వేధింపులపై ఉన్నాతాధికారులు దృష్టి సారించాలని బాధిత కుటుంబాల సభ్యులు కోరుతున్నారు. ఫిర్యాదు చేసేందుకు వచ్చి పోలీసుల చేతిలో బాధితులుగా మారుతున్న మహిళలకు అండగా ఉండాలని వారు కోరుతున్నారు. వారి కోసం కస్టమర్ కేర్ వంటి సదుపాయాల ద్వారా న్యాయ సహాయం అందించాలని వారు వేడుకుంటున్నారు.

# ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఏర్పాటు







## -ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి,28డిసెంబర్, తరంగాలు:**
రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి సహాయ,సహకారాలతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.శనివారం రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు వెంకటేశ్వర పల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అదితిగా హాజరై సీసీ కెమెరాలు ప్రారంభించారు. ముందుగా మహిళలు,స్థానిక ప్రజలు భారీ ఎత్తున కోలాటం, డీజే తో ర్యాలీ నిర్వహించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మాజీ మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, ఎలామంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, స్థానిక పార్టీ నాయకులు గూబ యాకమ్మ ఎల్లయ్య, గూబ అశోక్, గౌస్ నాయక్, సామ్రాట్, అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలి

## -కొత్తపల్లి శివకుమార్ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి

**సూర్యాపేటజిల్లా బ్యూరో, తరంగాలు**
సూర్యాపేటలో, నేరేడుచర్ల లో ప్రభుత్వ భూమిలో గుడిసెలేసుకొని జీవిస్తున్న పేదలకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరుతూ సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్ కి శనివారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ సూర్యపేట పట్టణంలో గత ఆరు సంవత్సరాల నుండి అనేక నిర్బంధాలను, కేసులను ఎదుర్కొని కుడకుడ శివారులో సర్వేనెంబర్ 126 ప్రభుత్వ భూమిలో గత సంవత్సరం నుండి గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు, నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో సర్వేనెంబర్ 243, 244 ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని జీవిస్తున్న పేదలకు ఎంక్వయిరీ చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి గవర్నమెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని కోరారు. అదేవిధంగా కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని వెలికి తీసి పేదలకు పంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక,పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న,పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్,పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, పార్టీ డివిజన్ నాయకులు ఎస్కె సయ్యద్, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు చంద్రకళ,సహాయ కార్యదర్శి సంతోషి మాతా, ఉపాధ్యక్షులు సూరం రేణుక,పార్టీ పట్టణ కార్యదర్శి గులాం హుస్సేన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నల్లబెల్లి,డిసెంబర్ 28, తరంగాలు:**
నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి పార్టీ కార్యాలయం లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాలోత్ రమేష్,నల్లబెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పురషోత్తం సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ మాలోత్ మోహన్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్,నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని మహేష్,రుద్రగూడెం అధ్యక్షులు అజ్మీరా తిరుపతి, నందిగామ అధ్యక్షులు జంగిలి మోహన్,నారక్కపేట గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి,బీసీ సెల్ మండల వైస్ ప్రెసిడెంట్ వైనాల పవన్,మాజీ ఎంపీటీసీ మాలోత్ ప్రతాప్ సింగ్,తిప్పని లింగమూర్తి, కన్నీబోయిన సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్-2024 కు ఎంపికైన ఒంటిమామిడిపల్లి విద్యార్థిని వర్ష



**ఐనవోలు,28డిసెంబర్,తరంగాలు:**
సీఎం కప్ 2024 కు ఒంటిమామిడిపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని వర్ష ఎంపికైంది.ఐనవోలు మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న రాజారపు వర్ష సీఎం కప్-2024 సాఫ్ట్ బాల్ క్రీడలో రాష్ట్ర స్థాయికి ఎంపికైందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంద సదానందం తెలిపారు.ఈ నెల 28,29,30,31 తేదీలలో మెదక్ జిల్లాలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు హనుమకొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాలలో రాజారపు వర్షను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ మహమ్మద్ సకీనా భీ,పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పెండ్లి నవీన్,వైస్ చైర్మన్ గోనె రాజులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తాటికాయల ఆనందం,గూడ కరుణాకర్, మహమ్మద్ ఇబ్రహీం,ఇండ్ల సదానందం,ఏసిరెడ్డి రవీందర్,గూడ కరుణాకర్,పెండ్లి రాజ్ కుమార్, కో ఆప్షన్ మెంబర్ గూడ రాజు,అడ్వైజర్ మహమ్మద్ రఫీ,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వంత నిధులతో క్రీడాప్రాంగణం చదును చేయించిన బాబు నాయక్



**మఠంపల్లి, డిసెంబర్ 28, తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు మంచ్య తండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూమిని యువత క్రీడ ప్రాంగణం కోసం తన సొంత నిధులతో బాగు చేయించడం జరిగిందని మంచ్య తండా కాంగ్రెస్ నాయకుడు మాలోతు బాబు నాయక్ తెలిపారు.శనివారం ఆయన గ్రామ కాంగ్రెస్ మాజీ సర్పంచ్ లతో కలసి మాట్లాడుతూ యువత అన్ని రంగాల్లో ముందుకు రావాలని యువత కోరిక ఈకార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు ధరావత్ కొట్య,భూక్యా రాయశాల్ ,రూపావత్ కిషన్,సపవత్ మీనా సక్రియ, కాంగ్రెస్ నాయకులు మలోత్ సరస్వతి చంద్రు,మలోత్ హస్సెన్, మలోత్ నాగేశ్వరరావు,రూపవత్ బాబు,రూపవత్ రవి, మలోత్ శంకర్,రూపావత్ అనేశ్వరరావు మలోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పులుసు వెంకన్న



**సూర్యాపేటజిల్లా బ్యూరో, తరంగాలు**
సర్వాయి పాపన్నగౌడ్ గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడిగా నాగారం మండలం పస్తాల గ్రామానికి ఎందిన పులుసు వెంకన్నగౌడ్ ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్ లు శనివారం నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్నగౌడ్ మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో గౌడ కులస్తులకు జరుగుతున్న అన్యాయాలపై, హక్కులపై నిరంతరం పోరాటం చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పరుశరాములు, రాష్ట్ర గౌరవాధ్యక్షులు కల్లూరి సత్తన్నగౌడ్, రాష్ట్ర కార్యదర్శి రాజారాంగౌడ్, రాష్ట్ర నాయకులు లక్ష్మణ్, సంధ్య, నల్లగొండ జిల్లా అధ్యక్షులు జంగం రవిందర్, యాదాద్రి జిల్లా అధ్యక్షులు పరిటాల రవికుమార్, కవి, గాయకుడు గిలకత్తుల రమేష్ గౌడ్లకు కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎం కప్ రాష్ట్ర స్థాయిలో మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాల క్రీడాకారులు




**ఐనవోలు,28డిసెంబర్,తరంగాలు :**
ఈ నెల 17వ తేదిన జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం హనుమకొండలో జరిగిన జిల్లా స్థాయి ఖోఖో ఛాంపియన్ షిప్ లో ఐనవోలు మండలం ద్వితీయ స్థానం సాధిందించింది.జట్టుకు ప్రాతినిధ్యం వహించి మంచి ప్రతిభను చూపించిన ఎంజెపి ఐనవోలు బాలుర పాఠశాల క్రీడాకారులు కె.గణేష్ 9వ తరగతి, బి.కార్తీక్ 8వ తరగతి,బి. హరీష్ పదవ తరగతి ఎం.రుత్విక్ పదవ తరగతి క్రీడాకారులు జిల్లా స్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. వీరు ఈనెల 30డిసెంబర్ 2024 నుండి 02 జనవరి 2025 వ తేదీ వరకు వరంగల్ జిల్లాలోని ఓ సిటీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ లో పాల్గొననున్నారు.దీనికి గాను పాఠశాల ప్రిన్సిపాల్ తిరునగిరి శ్రీలత క్రీడాకారులను అభినందిస్తూ పాఠశాల,జిల్లాకు మంచి పేరు తేవాలని తెలిపారు. ఉపాధ్యాయ బృందం క్రీడాకారులను,వ్యాయామ ఉపాధ్యాయుడు సందీప్ ను అభినందించారు.

# కోతల సమయంలో మెళకువలు పాటించాలి





**-క్షేత్రస్థాయిలో అధికారులు, రైతులతో కలిసి మిర్చి పంటను పరిశీలించిన**

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**నర్సంపేట ఆర్సీ,28 డిసెంబర్,తరంగాలు:**
రైతులు పండించిన పంటపై మెళకువలు పాటిస్తే ఉత్పత్తులకు మార్కెట్లో మంచి ధర దక్కిసాగు లాభసాటిగా వుంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు.శనివారం వ్యవసాయ,మార్కెటింగ్, ఉద్యానవనాల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం మాదన్నపేట గ్రామ రైతు వేదిక వద్ద మిరప కోత అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఏర్పాటుచేసిన రైతు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ముఖ్యఅతిథిగా హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకోర్చి, పంట పండించిన రైతన్నలు, కోతల సమయంలో కూడా తప్పనిసరిగా కొన్ని మెళకువలు పాటించాలని, లేనిచో తాలు అధికంగా వచ్చి, నిల్వలో అఫ్లోటాక్సిన్స్ వల్ల నాణ్యత దెబ్బతినే ప్రమాదం వుందని,ఈ సమస్యలను అధిగమించి, నాణ్యమైన దిగుబడులు, అధిక ధర పొందాలంటే కోతలు, అనంతరం కాయలు ఆరబెట్టే సమయంలో కూడా శాస్త్రీయ విధానాలను పాటించాల్సిన



అవసరం ఉందన్నారు. మిరప పంట సాగు చేసిన రైతులు పంట కోత తరువాత ఎండలో ఆరబెట్టి నాన తాప రవాణా ప్రకారం కాల పరిమాణం రంగు ఆధారంగా గ్రేటింగ్ చేసుకొని వేరువేరుగా మార్కెట్లకు తీసుకెళ్లడం ద్వారా అధిక ధరలు పొందే అవకాశం ఉంటుందన్నారు. రైతులు వాడి క్రిమిసంహారక మందుల విషయంలో వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారుల సూచనలు పాటించడం ద్వారా ఇతర దేశాలకు ఎగుమతి ప్రమాణాలు గల మిరప వంటను పండించవచ్చుని, ఉద్యాన శాఖ అధికారులు ఈ ఉద్యాన పంటలు సాగు చేయు రైతులకు ఎప్పటికపుడు సూచనలు మరియు సలహాలు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా గాని లేదా యూట్యూబ్ల ద్వారా గాని నేరుగా రైతులు మొబైల్ కి పంపించాలని అన్నారు. నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మిరప పంట సాగు సీజన్ కంటి ముందు జూన్ జూలై మాసాలలో ఏర్పాటు చేయడం వలన రైతులకు పెట్టుబడి భారం తగ్గించడంతోపాటు నాణ్యతమైన దిగుబడులు సాధించి అధిక మార్కెట్ ధరలు పొందే అవకాశం ఉందన్నారు. ఉద్యానవన శాస్త్రవేత్తలు నాగరాజు,వీరన్న పాల్గొని మిరప పంటలో పీడల నివారణ చేపట్టాల్సిన చర్యల పైకూలంకషంగా వివరించారు.అనంతరం క్షేత్రస్థాయిలో అధికారులు రైతులతో కలిసి కలెక్టర్ మిర్చి పంటను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డిఓ రమాదేవి, మార్కెటింగ్ శాఖజాయింట్ డైరెక్టర్ శ్రీనివాస్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి, ఏనుమాముల మార్కెట్ కార్యదర్శి నిర్మల, మార్కెటింగ్ ఆధికారి సురేఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో నిర్లక్ష్యానికి గురవుతున్న జల్లి గ్రామం

**-ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్**

**చెన్నారావుపేట,డిసెంబర్ 28, తరంగాలు:**
తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ మొదటి విడతలో సొంత స్థలం ఉన్న నిరు పేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయనుంది.తొలి సంవత్సరంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి నియోజకవర్గానికి 3,500 చొప్పున ఇండ్లను కేటాయించారు. మొత్తంగా 4.5 లక్షల ఇండ్లకు ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల చొప్పున నిధులను విడుదల చేస్తారు. ఈ



నిధులను నాలుగు ధపాలుగా జమ చేస్తారు.ప్రతి 500 దరఖాస్తులకు ఒక సర్వేయర్‌ను ఏర్పాటు చేశారు.ఒక సర్వేయర్ రోజుకు కనీసం 20 దరఖాస్తులను సర్వే చేయాలని టార్గెట్‌గా పెట్టారు. కానీ చెన్నారావుపేట మండలంలో జల్లి గ్రామంలో సర్కార్ లక్ష్యానికి అనుగుణంగా మండల అధికారులు సర్వే పనులను నిర్లక్ష్యం చేస్తూ గ్రామ ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు.యాప్ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయవలసిందిగా కలెక్టర్ చెన్నారావుపేట మండల అధికారులను వెంటనే ఆదేశించాలని ఇందిరమ్మ కమిటీ సభ్యులు వంగపండ్ల చిన్న రాజు యాదవ్ కోరుతున్నారు.

# మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి



**కేసముద్రం,డిసెంబర్ 29, (తరంగాలు)**
దేశ ఆర్థిక వ్యవస్థ దశ మార్చి అగ్రదేశాల సరసన భారత్ ను నిలబెట్టిన ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ అని శ్రీ వివేకవర్ధిని హై స్కూల్ కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ అన్నారు.మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో శనివారం భారత మాజీ ప్రధాని,హార్దిక సంస్కర్త,మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ దేశ సేవ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నేత మన్మోహన్ సింగ్ అన్నారు.ఆర్థిక రంగాన్ని అభివృద్ధి పరచడమే కాకుండా సగటు పౌరుడి సంక్షేమం కోసం మన్మోహన్ సింగ్ చేసిన కృషి వల్లే భారతదేశం ప్రపంచ శక్తిగా ఎదిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చిర్ర నరేష్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సొంత నిధులతో కరెంటు స్తంభాలు ఏర్పాటు చేస్తున్నఎం యన్ ఆర్



**మఠంపల్లి, డిసెంబర్ 28,తరంగాలు**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం రఘునాథపాలెం గ్రామంలో లో గల 12వ వార్డులో విద్యుత్ స్తంబాలను కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మాఖం.నరసింహారావు తన సొంత ఖర్చులతో జెసిబి ద్వారా గుంతలను తీసి, స్తంభాలను ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.12వ వార్డు మాజీ మెంబర్ పల్లె గుంత దస్తగిరి, వెన్న. చిన్న భద్రారెడ్డి, మంగళగిరి. గాలిబ్ పర్యవేక్షణలోఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది.

# పాల్వంచలో కేక్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవంలో డీసీఎంఎస్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
పాల్వంచలో అంబేద్కర్ సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కేక్ ఫ్యాక్టరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్,డి సీ ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.శనివారం కేక్ ఫ్యాక్టరీ ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు తోపాటు కొత్వాల ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కేక్ ఫ్యాక్టరీ లో వినియోగదారులకు నాణ్యమైన,రుచికరమైన పదార్థాలను అందించేలా చూడాలన్నారు.సామాన్యులకు సైతం ధరలు అందుబాటులో వుండాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వాంకోడోత్ నర్సింహారావు,వాంకోడోత్ గోపి,మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య,సిపిఐ నాయకులూ బాగం హేమవంతరావు,ఎస్ కె.సాబీర్ పాషా,కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము,పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్,మాలోత్ కోటి నాయక్,బానోత్ బాలూ నాయక్,బాదావత్ సామా నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మందలో ఒకరిగా కాదు!
# వందలో ఒకరిగా బ్రతకాలి





**-ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** సత్తుపల్లి పట్టణం మాధురి ఫంక్షన్ హాల్ రామకృష్ణ వివేకానంద భావ ప్రచార పరిషత్ 6 వ భక్త సమ్మేళనం కార్యక్రమం సందర్భంగా సత్తుపల్లి పట్టణం పోస్ట్ ఆఫీస్ రోడ్ నుండి మెయిన్ రోడ్ మీదుగా మాధురి ఫంక్షన్ హాల్ వరకు సత్తుపల్లి పట్టణం ప్రైవేట్ విద్యాసంస్థల చిన్నారులు,విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు స్వామి వివేకానంద పీఠం,మిషన్ స్వామీజీ లతో కలిసి ర్యాలీ చేశారు. ముఖ్యఅతిథిగా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ర్యాలీ అనంతరం సత్తుపల్లి మాధురి ఫంక్షన్ హాల్ జరిగిన స్వామి వివేకానంద వారోత్సవ కార్యక్రమం లో పాల్గొని వేలాది మంది పాఠశాల విద్యార్థిని, విద్యార్థుల కు, ప్రజలు వివేకానంద స్వామి జీ జీవిత చరిత్ర ను గుర్తు చేసుకుంటూ, వారి జ్ఞాన సందేశాన్ని పంచుకున్నారు. స్వామి వివేకానంద స్థాపించిన రామకృష్ణ మిషన్ పీఠం ఆధ్వర్యంలో జరుగుతున్న సేవా కార్యక్రమాలు ,ప్రజలకు అందుతున్న ఆరోగ్య కార్యక్రమాలు గురించి ప్రజలు కు తెలియజేసారు.స్వామి వివేకానంద ప్రపంచ మానవ ప్రజలకు నేర్పిన,తెలిపిన సూక్తులు,జ్ఞాన ఉపదేశాలు, జ్ఞాన ప్రభోదలు ఈనాటి సమాజం, విద్యార్థిని,విద్యార్థులు నేర్చుకొని అలవరుచుకోవాలని కొరారు.ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, పట్టణ కౌన్సిలర్స్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా మరియు సత్తుపల్లి పట్టణ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యం, ఉపాధ్యాయులు,సత్తుపల్లి ప్రముఖులు, మేధావులు, రామకృష్ణ మిషన్,పీఠం స్వామీజీ లు,చిన్నారులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ గుడి ప్రహరీ గోడ
# నిర్మాణ పనులకు భూమి పూజ





**-భూమి పూజ చేసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్**

**-చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి, 28డిసెంబర్, తరంగాలు :** మండలంలోని మైలారం గ్రామంలో ముదిరాజుల కుల ఆరాధ్య దైవం పెద్దమ్మతల్లి గుడి ప్రహరి గోడ నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి తెలిపాడు.శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం పెద్దమ్మ గుడి ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టారు.ఈ కార్యక్రమానికి ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అదితిగా హాజరై ప్రహరి గోడ నిర్మాణ పనులకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి, భూమి పూజ చేశారు.అనంతరం



అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి సురేందర్ రాథోడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, మధుకర్ రెడ్డి, లేతకుల సుధాకర్ రెడ్డి, బిల్లా వెంకట్ రెడ్డి, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, ఐరెడ్డి వెంకన్న, ఎల్లస్వామి,ముదిరాజ్ కుల సంఘము పెద్ద మనిషి బోయిని కొమురయ్య, సర్పంచ్ బోయిని కుమార్, ఉప సర్పంచ్ ఈర్ల మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని చిన్న కుమార్, మాజీ ఉప సర్పంచ్ బాధ సారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకుల నివాళి



**చెన్నారావుపేట,డిసెంబర్ 28,తరంగాలు:** మండలం లోని ఉప్పరపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నివాళులర్పించి,సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ కమిటీ అధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ప్రజలకు మన్మోహన్ సింగ్ ఎనలేని సేవలు అందించారని, ఆ కోణంలోనే ఆహార భద్రత చట్టం,రేషన్ కార్డులు, ఉపాధిహామీ పథకం, రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్-2005 లాంటి ఎన్నో చట్టాలను తీసుకువచ్చి అదే విధంగా తెలంగాణా రాష్ట్ర ఏర్పాటులో కూడా మన్మోహన్ సింగ్ పాత్ర మరువలేనిదని కొనియాడారు. చెన్నారావుపేట మండల కాంగ్రెస్ యువ నాయకుడు వట్టే శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 1932 సెప్టెంబర్ 26న జన్మించిన మన్మోహన్ సింగ్ ప్రస్తుతం చేపట్టిన సేవలు 2004 నుంచి 2014 వరకు భారత ప్రధానిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మన్మోహన్ సింగ్ 5 పర్యాయాలు రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి 1987లో పద్మభూషణ్ అందుకున్నారన్నారు.దేశానికి ఎనలేని సేవలు అందించిన మన్మోహన్ సింగ్ పాత్ర మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెరుమాండ్ల. మల్లారెడ్డి, పెండ్లి .ప్రభాకర్ .సమ్మెట.బిక్షపతి, వట్టె.శ్రీనివాస్ రెడ్డి, పెరుమాండ్ల.సుదర్శన్ రెడ్డి,గుల్లపెల్లి. ఐలయ్య,బొమ్మెర. కొమ్మలు, గుల్లపెల్లి.రమేష్, కందుల ఐలయ్య మెరుగుకుమారస్వామి గుల్లపెల్లి. కర్ణాకర్,సమ్మెట.యాకయ్య , సమ్మెట.రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు..

**-ఆయన మృతికి టి పి టి ఎఫ్ కేసముద్రం మండల శాఖ సంతాపం**



**కేసముద్రం,డిసెంబర్ 29, (తరంగాలు)** దేశ ఆర్థిక సంక్షోభ సమయంలో ఆర్థికవేత్తగా పలు సంస్కరణలు చూపి,2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా సేవలందించి దేశం ఆర్థికంగా పురోగతి సాధించడంలో కీలకపాత్ర వహించిన మన మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ 92 ఏళ్ల వయసులో అనారోగ్య కారణాల రీత్యా మరణించాడని,ఆయన మృతి దేశానికి తీరని లోటని ఆయన మృతికి టిపిటిఎఫ్ కేసముద్రం మండల శాఖ సంతాపాన్ని తెలియజేస్తుందని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ మండల శాఖ అధ్యక్షులు గుండు సురేందర్ అన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రిగా ఉన్న కాలంలోనే దేశంలోని నిరుపేదలకు ఉపాధి హామీ పథకాన్ని అందించారని,విద్య హక్కు చట్టం మరియు పరిపాలనలో పారదర్శకత కోసం సమాచారక హక్కు చట్టాన్ని కూడా తీసుకొచ్చారని వివరించారు.అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రం కూడా ఆయన హయాంలోనే ఏర్పడిందనే విషయం అందరికీ తెలిసిందే అన్నారు.ఆర్థికవేత్త అయిన ఆయన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ గా కూడా పని చేశారని తన ఆ అనుభవాన్ని మొత్తం ఉపయోగించి దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించడంలో ఉపయోగించారని సురేందర్ కితాబు ఇచ్చారు.

# చిన్నారి అన్వికను ఆశీర్వదించిన పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట ఆర్సి,డిసెంబర్ 28, తరంగాలు:** నెక్కొండ మండలం పెద్దకోర్పోల్ గ్రామానికి చెందిన మన తెలంగాణ రిపోర్టర్ రాజులపాటి మురళి-శృతి దంపతుల కుమార్తె అన్విక మొదటి పుట్టినరోజు కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారి అన్విక ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సంఘని సూరయ్య, మాజీ జెడ్పిటిసి క్లస్టర్ బాధ్యులు,మండల పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి . నోట్ బుక్స్ మరియు విద్యాసామాగ్రి పంపిణీ



**పాలేరు ఆర్సీ 28డిసెంబర్ (తరంగాలు).**
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం మోటాపురం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో1వ తరగతి నుండి 7వ తరగతి వరకు చదువుతున్న బాలబాలికలకు అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో రతన్ టాటా పుట్టినరోజు సందర్భంగా నోట్ బుక్స్ , విద్యాసామాగ్రి ,పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రమేష్, బూర సైదారావు గౌడ్, పసుమర్తి గురునాథం, బూర స్వరూప గౌడ్, సంఘం జిల్లా అధ్యక్షురాలు బెల్లం లక్ష్మి, వెంకటేశ్వరరావు, వెంకటమ్మ, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రఘురాంరెడ్డిని కలిసిన పీఎస్ఆర్ యూత్ నాయకుడు మహేష్



**పాలేరు ఆర్సీ 28డిసెంబర్ (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గానికి చెందిన పీ ఎస్ ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ ఖమ్మం ఎంపీ పార్లమెంట్ సభ్యుడు రఘురాం రెడ్డిని శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శబరిమల అయ్యప్పస్వామి ప్రసాదాన్ని ఎంపీ కి అందించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు చేసినట్లు ఎంపీకి మహేష్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వే నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలి

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ**

**-సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే ప్రక్రియను పరిశీలించిన అదనపు కలెక్టర్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తెలిపారు. శనివారం అదనపు కలెక్టర్ సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో అధికారులు ఇందిరమ్మ యాప్ ద్వారా చేస్తున్న సర్వే ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిశీలించారు.ఈ సందర్భంగా దరఖాస్తుదారులతో మాట్లాడుతూ, అధికారులు సర్వే సమయంలో అడిగిన సమాచారం, డాక్యుమెంట్లు,సర్వేకు వస్తున్నట్లు ముందస్తు సమాచారం అందించారా అని అడిగి తెలుసుకున్నారు.ఇంటికి వచ్చిన ఎన్యూమరేటర్లతో సహకరించి అడిగిన పూర్తి సమాచారం తెలపాలని,అప్పుడే సమాచార సేకరణ త్వరగా పూర్తవుతుందని సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియలో ఎటువంటి పొరపాట్లు రావడానికి వీలులేదని,లక్ష్యం మేరకు ప్రతిరోజూ సర్వే పూర్తి చేయాలని,ప్రస్తుత స్థితి గతి తెలిసేలా ఫోటో యాప్ లో అప్లోడ్ చేయాలని,డాక్యుమెంట్ల ప్రకారం యాప్ లో ప్రతి కాలం సరిగ్గా పూరించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయండి



**వలిగొండ 28డిసెంబర్,తరంగాలు :**
వలిగొండ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కమిషనర్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆదేశానుసారం ఇంటర్మీడియట్ జాయింట్ సెక్రెటరీ భీమ్ సింగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదువుకుని ఒత్తిడికి గురి కాకుండా పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని.చదువు ద్వారానే పేదరికాన్ని నిర్మూలించవచ్చునన్నారు. విద్యార్థులు ఏకాగ్రతతో చదవి మంచి మార్కులు సాధించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరశు రాములు గణేష్ వెంకటాచారి మురళి విజయ్ కుమార్ సైదా రవి గోపీనాథ్ ఆనంద్ స్వప్న మృదుల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించాలి

**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**




**వరంగల్ ప్రతినిధి,డిసెంబర్ 28,తరంగాలు**
పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం జిల్లా సంక్షేమ శాఖల అధికారులు,ఆర్ సి ఓ లతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలోజిల్లాలోని 75 సంక్షేమ గురుకులాల పాఠశాలల విద్యార్థుల విద్యాభ్యాసం అలాగే భోజన వసతులు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీల తప్పనని సరిగా అమలు చేయాలన్నారు.పిల్లలకు నాణ్యమైన విద్య తో పాటు పౌష్టిక ఆహారం అందించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు సంబంధిత అధికారులు అను నిత్యం పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.చలికాలం సీజనల్ వ్యాధుల నివారణ కై రోజు పరిశుభ్రంగా ఉండేందుకు సంక్షేమ హాస్టల్ విద్యార్థులకి స్నానానికి వేడి నీటిని అందించడం జరుగుతుంది.రాష్ట్ర వ్యాప్తంగా ఏ జిల్లాలో లేని విధంగా మన వరంగల్ జిల్లా లో విద్యా రంగం అభివృద్ధికి కొత్త ఒరవడి తీసుకువచ్చేందుకు వచ్చే విద్య సంవత్సరానికి హాజరు శాతం పెంచేందుకు మౌలిక వసతుల కల్పనలో తీసుకోవలసిన జాగ్రత్తల పై తరచూ సమీక్షలు నిర్వహించి అధికారులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదికలు సమర్పించేలా సంస్కరణలు చేస్తునట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్తు సీఈవో రాం రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పాలత, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పెద్ది రెడ్డి భాగ్యలక్ష్మి, మైనారిటీ వెల్ఫేర్ అధికారి రమేష్,గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా విద్య శాఖ అధికారి జ్ఞానేశ్వర్ సంబంధిత శాఖల అధికారులు ఆర్సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# రూ.95 లక్షల టాటా ఏఐయూ బీమా చెక్కు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

**-వైరా లబ్ధిదారురాలికి అందజేత**

**-టాటా సంస్థ సేవలను కొనియాడిన రామసహాయం**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
వైరాకు చెందిన చెరుకుపల్లి సీతయ్య అనే ఓ ప్రైవేటు చిరుద్యోగి అక్టోబర్ నెలలో తన ఇంటి వద్ద ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై..చనిపోగా అతడి కుటుంబానికి టాటా ఏఐయూ లైఫ్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన బీమా చెక్కును ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అందజేశారు.జెడ్పీ సెంటర్లో గల టాటా ఏఐయూ కార్యాలయానికి ఎంపీ రఘురాం రెడ్డి శనివారం వెళ్లి.. కంపెనీ ఉద్యోగులు, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ తో కలిసి రూ. 95 లక్షల చెక్కును మృతుడి భార్య చెరుకుపల్లి శైలజకు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ..టాటా కంపెనీ వారు ఇంత పెద్ద మొత్తంలో బీమా అందించి..బాధిత కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. రతన్ టాటాకు ఎంపీ నివాళి ప్రముఖ వ్యాపార దిగ్గజం రతన్ టాటా జయంతి సందర్భంగా..టాటా ఏఐయూ ఆఫీసులో టాటా చిత్రపటానికి ఎంపీ రామసహాయం పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. టాటా సంస్థ అంటే.. ప్రజలకు ఎనలేని నమ్మకం అని అన్నారు. వ్యాపారం,దాతృత్వంలో సాటి లేరని తెలిపారు.టాటా ట్రస్ట్ ద్వారా దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు.ఇదే నమ్మకాన్ని,వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఉద్యోగులను కోరారు.ఈ కార్యక్రమంలో టాటా ఏఐయూ ఉన్నతాధికారి సురభి ముకుంద రామ, కాంగ్రెస్ నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ,ఇతర అధికారులు, ఉద్యోగులు శ్వేత, వి.వినోద్ కుమార్,దేవరపు రమేష్, ఉప్పలయ్య, వరప్రసాద్,నాగేందర్ రెడ్డి,కే.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.




# నిరుపేదలకు అండ కల్యాణ లక్ష్మి పథకం

**-చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**



**హనుమకొండ,28డిసెంబర్,తరంగాలు :**
నిరుపేదలకు అండగా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం తోడ్పాటును అందిస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు.హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే నివాస క్యాంప్ కార్యాలయం నందు కాజీపేట మండల పరిధిలోని 44,64 డివిజన్ల పరిధిలోని వివిధ గ్రామాల కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 18 మంది లబ్ధిదారులకు సుమారు 18 లక్షల 2వేల 88 రూపాయల విలువ గల చెక్కులను శనివారం వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఎంతో అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకం నిలుస్తుందని తెలిపారు.ఈ పథకం తెలంగాణ ప్రభుత్వం ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందుతుందన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతో మంది పేద కుటుంబాలకు ఆడపిల్లల పెండ్లి భారం తగ్గిందన్నారు. కాజీపేట మండల పరిధిలో ఇందిరమ్మ ఇల్లు ఇప్పిస్తానని ఎవరైనా డబ్బులు వసూలు చేసినా కానీ తన దృష్టికి తీసుకువస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటానని,ఎవరికి ఒక రూపాయి కూడా ఇవ్వద్దని అర్హులను ఎంపిక చేసి ఖచ్చితంగా ఇస్తామని హామీ ఇచ్చారు.రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.వచ్చే కొత్త సంవత్సరం నాటికి మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన తులం బంగారం గ్యారెంటీ కూడా అమలులోకి రావాలని కోరుకుంటున్నానని అన్నారు.అలాగే మీకు ఏ సమస్య ఉన్న టోల్ ఫ్రీ నెంబర్ 8096107107 కి కాల్ చేసి మీ సమస్యను మాకు తెలియజేస్తే సత్వరమే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాజీపేట మండల అధ్యక్షుడు సారంపల్లి శ్రీనివాస్ రెడ్డి,మండల మహిళ అధ్యక్షురాలు నీలం రజిని,మెట్టుగుట్ట ఛైర్మన్ పైడిపాల రఘుచంధర్,జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి,డివిజన్ల అధ్యక్షుల వస్కుల నాగరాజు, కుర్ల మోహన్,కాంటెస్టెడ్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, వస్కుల శంకర్,రాజారపు స్వామి, మాజీ కార్పొరేటర్ బస్కే శ్రీలేఖ కృష్ణ,యూత్ నాయకులు బస్కే ప్రణయ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు తగ్గుముఖం

**-ముందస్తు చర్యలతో వరంగల్ కమిషనరేట్‌లో నేరాల అదుపు**
**-పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారింది**
**-రోడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు**
**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



**వరంగల్ ప్రతినిధి,28డిసెంబర్, తరంగాలు**
నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మీడియా సమావేశంలో తెలియజేశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ 2024 సంబంధించి క్రైమ్ రౌండప్ మీడియా సమావేశాన్ని శనివారం కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వరంగల్ కమిషనరేట్ పోలీసులు ముందస్తు ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని,ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గత ఏడాదితో పాటు ప్రస్తుత ఏడాది జరిగిన నేరాలకు వ్యత్యసాలను పోలీస్ కమిషనర్ మీడియా ప్రతినిధులకు వివరించారు. ఇందులో ప్రధానంగా ప్రస్తు త సంవత్సరం 14,406 కేసులు నమోదు కాగా గత ఏడాది కన్న 3.21 శాతం కేసులు తక్కువగా నమోదు కాబడ్డాయని.అదే విధంగా గత సంవత్సరణ గణాంకాల అధారంగా చేసుకోని ప్రస్తుత సంవత్సరంలో హత్య లు 16.67 శాతం తగ్గాయని, అలాగే ఆస్తినేరాలకు సంబంధించి స్వల్పంగా 2.23 శాతం తగ్గడంతో పాటు 11 కోట్ల81 లక్షల రూపాయల విలువ గల చోరీ సోత్తును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వీటితో పాటు వరంగల్ కమిషనరేట్ పోలీసులు వివిధ రాష్ట్రాలకు చెందిన 18 అంతరాష్ట్ర దొంగలను అరెస్టు చేయడం జరిగిందని, మహిళలపై నేరాలకు సంబంధించి 11 శాతం,మోసాలు 16 శాతం, అపరహణ 7.45 శాతం చోప్పున గత సంవత్సరం కన్నా తక్కువ కేసులు నమోదయినాయి. అలాగే పోలీసులు తీసుకున్న ప్రత్యేక చోరవ వలన ఏడాది రొడ్డు ప్రమాదాలను నివారించడంలో కమిషనరేట్ పోలీసులు విజయం సాధించారు. ఇందులో గతే ఏడాది 1558 రోడ్డు ప్రమాదాలు జరగగా, ప్రస్తుత సంవత్సరంలో 1434 రోడ్డు ప్రమాదాల కేసులు నమోదయినాయని, అలాగే ఈ రోడ్డు ప్రమాదాల్లో గత సంవత్సరం 499 మంది మరణించగా, ఈ ఏడాది 417 మంది మరణించారు. గత సంవత్సరం కన్నా 12.30 శాతం తక్కువగా రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవించే మరణాలు తగ్గించబడ్డాయని, సైబర్ నేరాలకు సంబంధించి 772 కేసులు నమోదు కావడంతో పాటు సైబర్ నేరాగాళ్ళ నుండి సుమారు ఒక కోటి 30 లక్షల రూపాయలను తిరిగి స్వాధీనం చేసుకోబడిందని,మత్తు పదార్థాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న చర్యల్లో భాగంగా 147 కేసుల్లో సుమారు 2కోట్ల 63లక్షల రూపాయల విలువ గల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడంతో పాటు 321మంది నేరస్తులు అరెస్టు అయ్యారని తెలిపారు. నేరాలకు సంబంధించి పోలీసులు నైపుణ్యంతో కూడిన దర్యాప్తు చేయడంతో పాటు తగిన సాక్ష్యాధారాలు కోర్టుకు సమర్పించడంతో 2462 మందిపై నేరాలు నిరూపణ కావడంతో శిక్షలు విధించబడ్డాయి. ఇది గతే ఏడాది కంటే 42 శాతం ఎక్కువగా నమోదయిందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు.ఈ సమావేశంలో ఈస్ట్‌జోన్ డిసిపి రవీందర్, ఎ.ఎస్పీ మనాన్ భత్, అదనపు డిసిపి రవి, ఎసిపిలు జితేందర్ రెడ్డి, డేవిడ్‌రాజు, ఇన్స్‌స్పెక్టర్లు శ్రీనివాస్, కరుణాకర్ పాల్గొన్నారు.

# బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**-స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ పెంచాలి**
**-వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు**



**హన్మకొండ ప్రతినిధి డిసెంబర్ 28 (తరంగాలు)**
గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలుపరచాలని ఈరోజు హనుమకొండ ఏకాశిలా పార్క్ ధర్నా చౌక్ లో బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుడికాల భాస్కర్ అధ్యక్షత వహించగా బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, సీనియర్ జర్నలిస్టులు గడ్డం కేశవమూర్తి, పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు.ఈ సందర్భంగా బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బీసీలము సంఘటితంగా ఉండి పోరాటం చేస్తామని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు, లేని పక్షంలో ఉద్యమాలను విస్తృత పరుస్తామని తెలిపారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి కావక పోవడనికి కారణం బీసీలలో ఐక్యత లేకపోవడమే అని అన్నారు. గ్రామ స్థాయి నుండి బీసీలు సంఘటితం కావాలని, రాబోయే ఎన్నికల వరకు రాష్ట్రానికి బీసీ ముఖ్యమంత్రి అయ్యేందుకు జనాభాలో 60% ఉన్న బీసీలు ఉద్యమించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్,పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డా.చందా మల్లయ్య, బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎదునూరు రాజమౌళి,బీసీ యూత్ గ్రేటర్ అధ్యక్షులు ఎరుకొండ పవన్, బీసీ నాయకులు కోలా ప్రతాప్ బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాసబట్టు మధుసూదనా రాజు, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ జినుకల లక్ష్మణరావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు గజవెల్లి మనోహర్, రాష్ట్ర కార్యదర్శి బోయిని సంపత్ ముదిరాజ్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఖ్యాతం మహేందర్,ములుగు జిల్లా అధ్యక్షులు ఊరకొండ మురళి గౌడ్, హనుమకొండ డివిజన్ అధ్యక్షులు మహేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యం,తాగునీటిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి...

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండఆర్సి ,28డిసెంబర్, తరంగాలు :**
మండల పంచాయతీ అధికారులు ప్రతిరోజు గ్రామాలలో పారిశుద్ధ్యం, తాగునీటిపై పర్యవేక్షణ చేయడం తో పాటు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం ఆమె కలెక్టర్ కార్యాలయంలో సమావేశ మందిరంలో పారిశుద్ధ్యం, తాగునీరు, తదితర అంశాలపై ఎం పి ఓ లతో సమీక్షించారు.పారిశుద్ధ్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. గ్రామం తో పాటు, అన్ని ప్రభుత్వ సంస్థల్లో పారిశుద్ధ్యం లోపించకుండా చూడాలని చెప్పారు. ప్రతిరోజు శానిటేషన్ ,తాగునీటిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ రెండు అంశాలతో పాటు , గ్రామాలలో తప్పనిసరిగా చేయాల్సిన పనులను తూ.చా తప్పకుండా చేయాలన్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎంపీ ఓలు విధులకు గైర్హాజరు కావద్దని, ఒకవేళ గైర్హాజరైనట్లయితే వారి సర్వీస్ ను డైస్ నాన్ కింద పరిగణిస్తామన్నారు .గ్రామంలోచేపట్టే అన్ని పనులు నాణ్యతతో ఉండాలని చెప్పారు.డివిజనల్ పంచాయతీ అధికారులు వారి పరిధిలో గ్రామ పంచాయతీలకు సంబంధించి పారిశుద్ధ్యం తాగునీటి సరఫరా అన్ని అంశాలను ఎప్పటికప్పుడు సమీక్షించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని, జిల్లా స్థాయి వరకు సమస్యలు తీసుకురావద్దని చెప్పారు. గ్రామపంచాయతీలలో జనవరి 15 లోగా పన్నువసూళ్లను పూర్తి చేయాలని చెప్పారు . పంచాయతీ కార్యదర్శులు ఈ నెల 31 నాటికి ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి మురళి, హౌసింగ్ పీడీ రాజకుమార్, ఎంపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెర కులస్తుల హక్కుల కోసం కృషి చేస్తాను

**-బోదాసు శ్రీనివాస్**



**తరంగాలు కుత్బుల్లాపూర్**
అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం యువజన నూతన కమిటీ రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గా బోదాసు శ్రీనివాస్ నియామకం .కుత్బుల్లాపూర్ నియోజకవర్గం వడ్డెర కులస్తుల హక్కుల సాధనకు కృషి చేస్తానని, వడ్డెరల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తామని అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా నియమితులైన బోదాసు శ్రీనివాస్ తెలిపారు. శనివారం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వేముల లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజ శ్రీనివాస్ ల ఆదేశాల మేరకు రాష్ట్ర యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడుగా బోదాసు శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా యువజన అధ్యక్షులుగా చల్వ మురళిలను నియమించారు. వారికి నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా బోదాసు శ్రీనివాస్ మాట్లాడుతూ.. వడ్డెర కులస్తుల సంక్షేమం కోసం వారి హక్కుల సాధనకు తనవంతుగా కృషి చేస్తానని అవకాశమిచ్చిన రాష్ట్ర అధ్యక్షులు కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ మహిళా అధ్యక్షురాలు వేముల తిరుమలా దేవి, జాతీయ యువజన అధ్యక్షులు మంజుల రమేశ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కుంచపు రమా, రాష్ట్ర ఉపాధ్యక్షులు మంజుల హనుమయ్య, రాష్ట్ర కార్మిక విభాగం సాతాల గోపాల్, రాష్ట్ర కార్మిక విభాగం ప్రధాన కార్యదర్శి ఈడగోటి నగేష్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఇరగదిండ్ల వెంకటేష్, సాతాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సరిహద్దు మద్యం దుకాణాలు దివాలా !



**సూర్యాపేటజిల్లాబ్యూరో, తరంగాలు**
వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణలో మద్యం అమ్మకాలు ఓ రేంజ్ లో ఉండేవి. ప్రభుత్వం మారి పాలసీ మార్చేయడంతో ఆ ఎఫెక్ట్ తెలంగాణపై పడింది. ఈ ఏడాది మద్యం అమ్మకాలు తెలంగాణలో తగ్గాయి. ముఖ్యంగా ఏపీకి దగ్గరగా ఉండే తెలంగాణలో మద్యం దుకాణాలకు గతంలో భారీ డిమాండ్ ఉండేది.సూర్యాపేట,ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్ వంటి జిల్లాలో శివారు ప్రాంతాల్లో దుకాణాల కోసం ఎంతైనా వెచ్చించేవారు. కానీ ఇపుడు ఆయా దుకాణాలకు డిమాండ్ పడిపోయింది. ఏపీ నుంచి ఎవరూ మద్యం కోసం ప్రత్యేకంగా రాకపోతూండటమే కారణం.ఏపీలో ఇప్పుడు అన్ని రకాల బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయి. ధరలు కూడా మరీ తక్కువేం లేవు. తెలంగాణతో పోలిస్తే సమానంగానే ఉన్నాయి. దీంతో మందుబాబుల అవసరాలు తీరిపోతున్నాయి. మందు కోసం మరో చోటకు పోవాల్సిన అవసరం.. చీప్ లిక్కర్ లేదా సారాయి కోసం వెంటబడాల్సిన అవసరం లేకుండా పోయింది. ఏపీలో మద్యం పాలసీ విషయంలో వైసీపీ విధానం వల్ల తాము బాగుడతామనుకున్న శివారు మద్యం దుకాణాలు ప్రభుత్వం మారే సరికి డీలాపడాల్సి వచ్చింది.గతంలో ఏపీ మందుబాబుల్ని ప్రభుత్వం దోచుకుంది. అయినా చీప్ లిక్కర్ ను.. సొంత మద్యాన్ని అమ్మేవారు. తప్పని సరి పరిస్థితుల్లో వాటినే కొనుగోలు చేసేవారు. కాస్త ఓపిక ఉన్న వాళ్లు పొరుగు రాష్ట్రానికి వెళ్లేవారు. దీని వల్ల కర్ణాటక, తెలంగాణకు ఆదాయం పెరిగింది. ఇప్పుడు ఆ ఆదాయం ఆయా రాష్ట్రాలకు తగ్గింది. ఏపీ మందుబాబులపై భారం తగ్గింది.

# విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి



**మఠంపల్లి, డిసెంబర్ 28 తరంగాలు**
జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మఠంపల్లి మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం హై స్కూల్ ని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా డివిజన్ నాయకులు ఎం రాజు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న త పాఠశాల విద్యార్థులకు న్యాయమైన విద్యను బోధించాలి నాణ్యమైన భోజనం పెట్టాలి అని విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారు. త్రాగునీరు లేక వంటకు వాడే వాటర్ ట్యాంక్ వద్ద ట్యాంకు క్లీన్ చేయకుండా నీళ్ళని విలువ చేసిన వాటర్ ని విద్యార్థులు త్రాగునీరుగా ఉపయోగిస్తున్నారు.కావున విద్యార్థులకు ఈ విధంగా కలుషిత నీళు తాగి అనారోగ్య పాలైన విద్యార్థులు స్కూల్ కి ఒక 40శాతం కూడా విద్యార్థులు స్కూల్ కి రాకపోవడం ఆశ్చర్యకరమని డివిజన్ నాయకులు మండి పడ్డారు విద్యార్థులకు ఎటువంటి మెనూ పాటించకుండా వాళ్లకి రాళ్లు పడ్డ భోజనం పెడుతూ బియ్యంలోని రాళ్ళను తీసేయకుండా వంట చేసి విద్యార్థులకు వడ్డిం వడ్డించేస్తున్నారని వాపోయారు విద్యార్థులకు నాణ్యమైన విద్యను నాణ్యమైన భోజనాన్ని సురక్షిత నీరుని అందించి విద్యార్థులు యొక్క ఆరోగ్యాలను కాపాడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు డి రమేష్ అఖిల్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహాల మంజూరులో సర్వేను వేగవంతం చేయాలి

**-రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :**
తెలంగాణా ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం చేపడుతున్న ఇందిరమ్మ పక్కా గృహాల మంజూరులో సర్వే అధికారులు సర్వేను వేగవంతం చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు.ఈ మేరకు శనివారం పాల్వంచ మున్సిపల్ కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కమీషనర్ కె.సుజాత ను కలిసి చర్చించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వాగ్ధానాల్లో ఇచ్చిన పేదలకు 5 లక్షలతో ఇంటి నిర్మాణానికి సాయం హామీ మేరకు ప్రజాపాలన సభలలో దరఖాస్తులు స్వీకరించిందన్నారు. మంజూరు విషయంలో ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సర్వే టీం చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు. లబ్ధిదారులు ఆందోళన చెందవద్దు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుని వివరాలు సేకరించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారనీ, సర్వేలో ఆలస్యమైనా ఆందోళన చెందవద్దనీ కొత్వాల అన్నారు. లబ్ధిదారుని ఇంటి స్థలంకు సంబందించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ లేకున్నా సాదాబైనామా, ఎగ్రీమెంట్ డాక్యూమెంట్లతో మంజూరు చేసేలా అధికారులను కోరామన్నారు. దరఖాస్తుదారు అడ్రస్ దొరకక పోయినా,దానిపై విచారించి ప్రతి ఒక్క దరఖాస్తును సర్వే చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని కొత్వాల అన్నారు.ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ,కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము,పైడిపల్లి మహేష్,కాపా శ్రీను,ఎస్ కె.చాంద్ పాషా,ఉండేటి శాంతివర్ధన్,మాలోత్ కోటి నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించిన డాక్టర్ బి.రవీంద్ర నాయక్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణ వైద్య ఆరోగ్య సంచాలకులు డాక్టర్ బి.రవీంద్రనాయక్ ఖమ్మం జిల్లా లో మామిళ్లగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. మొదటిగా అర్బన్ హెల్త్ సెంటర్ అన్ని గదులను పరిశీలించి,ఫార్మసీ లో గల బిన్ కార్డ్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి మందుల వివరాలను,రోజు వారి రోగులకు ఇచ్చే మందుల వివరాలను, ఈ ఔషది ద్వారా ఇండెంట్,రోగులకు సరిపడా మందులను,అవుట్ పేషెంట్ రిజిస్టర్ ప్రకారం బ్యాలెన్స్ చెక్ చేశారు స్టోర్ మైంటైన్ సంతృప్తి వ్యక్తం చేసి,ల్యాబ్ ను పరిశీలించి ఏ ఏ పరీక్షలు చేస్తున్నారనీ అడిగి రిజిస్టర్ చెక్ చేశారు. అలాగే టీ హబ్ కు శాంపిల్ పంపిస్తున్నారా అని అడిగారు. రిజిస్టర్లను పరిశీలించి సంతకం చేసి,బెడ్ లను పరిశీలించి పేషెంట్ తో మాట్లాడారు.అనంతరం జిల్లా ప్రోగ్రాం అధికారులు,అర్బన్ హెల్త్ సిబ్బంది తో రివ్యూ మీటింగ్ నిర్వహించి మాట్లాడుతూ,వైద్యాధికారి, స్టాఫ్ నర్స్,ఫార్మాసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ మరియు డి ఈ ఓ ల విధులు,ఏ విధమైన సేవలు అందిస్తున్నారో అడిగి అవుట్ రిచ్ సెషన్స్ నందు జరిగే సేవలను పరిశీలించి తగు సూచనలు చేశారు.తదనంతరం మాతా శిశు సంక్షేమంలో ఎర్లీ రిజిస్ట్రేషన్, ఏ ఎన్ సి చెకప్, అనేమియా గుర్తింపు తగు సేవలు బర్త్ ప్లాన్ గురించి చేసిన సేవలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్డేట్ చేసే విధానం ప్రోగ్రాం అధికారి ని అడిగి అన్ని ఇండికేటర్లలో జిల్లా ను ముందుంచాలని తెలియజేశారు. అలాగే వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమం,అసంక్రమణ వ్యాధుల కార్యక్రమంలో గల (9)కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాల్లో నిబద్ధత తో అమలు జరిపి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని చెప్పారు. సంక్రమణ వ్యాదుల పట్ల నిబద్ధత తో సేవలు అందించాలని,టీ బి ని అరికట్టడంలో సిబ్బంది నివారణ కార్యక్రమాలు జరిపి,ప్రతి ఇంటికి వెళ్లి అన్ని కార్యక్రమాల పై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి కార్యక్రమం విజయవంతం కావాలంటే ఇన్ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ (ఐ ఈ సి ) ఎంతో ముఖ్యమని దీని ద్వారా ప్రజలలోకి ప్రతి కార్యక్రమాన్ని తీసుకొని వెళ్లి అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. అలాగే ప్రతి పీ హెచ్ సి లో బయో మెడికల్ వేస్టేజ్,శానిటేషన్ కార్యక్రమాలు అమలు చేయాలని,ఆసుపత్రి కాన్పులు పెంచాలని, ఆలోపటికి యాక్ట్ నిబంధనలు పాటించే విదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపాలని,పేద ప్రజలకు వైద్యం అందేవిదంగా ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనలు ప్రకారం నడపాలని చెప్పారు. ముక్యంగా ఫైర్ సేఫ్టీ విధానాలను అమర్చాలని చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ లో ప్రతి ఉద్యోగి తమకు నిర్దేశించిన పనిని చేయటంలో అలసత్వం ప్రదర్శించారాదనీ వైద్యులు, సిబ్బంది మంచిగా పని చేసి జిల్లాకు,శాఖకు మంచి పేరు తెచ్చి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి,ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సైదులు,డాక్టర్ చందునాయక్, డాక్టర్ రామారావు,డాక్టర్ వెంకటరమణ,డెమో సాంబశివరెడ్డి, యూపీహెచ్ వైద్యులు డాక్టర్ చైతన్య మరియు సిబ్బంది పాల్గిన్నారు.

# ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా పస్తులుంటున్న పంచాయతీ సిబ్బంది

**-రెండవ రోజు టోకెన్ సమ్మె**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రఘునాదపాలెం: ముగ్గురు మంత్రులు ఉన్నా పస్తులుంటూ గ్రామాల్లో పనిచేస్తున్న పంచాయితీ కార్మికులకు నెలలు తరబడి వేతనాలు రాకపోవడం సరైనది కాదని కార్మిక సంఘాల ఎఐటియుసి, సిఐటియు, టియుసిఐ,నేతలు తోట రామాంజనేయులు, యన్.నవీన్ రెడ్డి, జి.రామయ్య, మంద వెంకటేశ్వర్లు, ఎఐటియుసి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు. శనివారం ఖమ్మం జిల్లా రఘునాదపాలెం మండల కేంద్రంలో ఎం.డి.వో. కార్యాలయం ఎదుట రెండోవ రోజు పెండింగ్ వేతనాల కోసం కొనసాగుతున్న టోకెన్ సమ్మె శిభిరంలో కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులు గత అనేక నెలలుగా వేతనాలు రాకపోవడంతో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ల రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు రెండు రోజులు సమ్మె చేయాలి పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం పంచాయతీ కార్మికులను విస్మరించిందని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం తెచ్చి కార్మికులను గందరగోళాని గురిచేసిందని అందుకే గత ఎన్నికల్లో పాలకులకు సరైన గుణపాఠం చెప్పారని పంచాయతీ సిబ్బందికి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా పంచాయతీ సిబ్బంది విషయంలో ఉలుకుపలుకు లేదని ఎద్దేవా చేశారు.తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఖమ్మంలో ఉన్న ముగ్గురు మంత్రులు పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న పెండింగ్ వేతనాల సమస్యలతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని గ్రామాల్లో మల్టీ పర్పస్ విధానం రద్దు చేసి పాత పద్దతిలో కార్మికుల పని విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించంకుంటే రానున్న రోజుల్లో దశలవారీగా అవసరమైతే నిరవధికంగా సమ్మె కు సిద్దం అవడం ఖాయమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టియుసిఐ ఖమ్మం ఏరియా కార్యదర్శి కె.శ్రీనివాస్, జేఏసీ నాయకులు జి రామ్ దాస్, నెహ్రూ, భద్రు, సంపత్, వెంకటేష్,విజయలక్ష్మి, కృష్ణ,వీరయ్య, రవి, శ్రీను,విజయ్ రాజు, సుధాకర్, జాన్, వెంకటేశ్వర్లు, ఉపెందర్, మంగీలాల్,రాజగోపాల్, రాము, ఉపేందర్, ప్రవీణ్ ,ప్రభాకర్, శ్రీను, సీతారాములు, కళావతి, రేణుక,తదితరులు పాల్గొన్నారు

# రాజకీయాలకు అతీతంగా అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు,ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**-సిపిఐ(ఎం)పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై.విక్రమ్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
ఖమ్మం అసెంబ్లీ పరిధిలో రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ పథకం ద్వారా అర్హుల అందరికీ ఇంటి స్థలాలు,ఇల్లు కట్టుకోవడానికి ఒకసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం ఖమ్మం కార్పొరేషన్ కమిషనర్ కు సిపిఐ (ఎం) పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మెమొరాండం అందించారు. ఈ సందర్భంగా డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ మాట్లాడుతూ ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన వారిలో కొద్దిమందికి ఆన్ లైన్ చేయకపోవడంతో వారిని సర్వేను మినహాయింపు ఇవ్వడం సరికాదని తెలిపారు. వెంటనే కార్పొరేషన్ కార్యాలయంలో ప్రత్యేకంగా మరోసారి అర్హులైన వారికి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చి వాటిని కూడా ఇందిరమ్మ పథకం కింద సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు.గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేకపోవడంతో నిజమైన అర్హులకు ఈ పథకం వర్తింపు లేకపోవడం శోచనీయమని వెంటనే రేషన్ కార్డులు ఇచ్చి సర్వే నిర్వహించాలి అని డిమాండ్ చేశారు. ఇల్లు కట్టుకోవడానికి ఇచ్చే ఐదు లక్షలు కూడా విడతల వారిగా కాకుండా ఒకేసారి ఐదు లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.నగరంలో పలుచోట్ల ఇందిరమ్మ కమిటీ సభ్యుల పేరుతో రాజకీయ అవకాశవాదం కొద్దిమంది చోటా నాయకులు హడావుడి చేస్తున్నారు అని,ఈ పథకం రాజకీయాలకు అతీతంగా అర్హులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు శుక్రవారం. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎం.ఏ.జబ్బార్, ఎస్.నవీన్ రెడ్డి,దొంగల తిరుపతిరావు, షేక్.మీరా సాహెబ్,కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు, నగర నాయకులు భుక్యా శ్రీనివాసరావు, బోడపట్ల సుదర్శన్, షేక్.నాగులు మీరా, బత్తిని ఉపేందర్, వజినేపల్లి శ్రీనువాసురావు,నర్రా రమేష్, బేగం, అమరావతీ,జీడిగుండ్ల వెంకన్న బాబు,గాలి వెంకటాద్రి, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# ఒకవైపు చలి...! మరోవైపు పులి...!!





**-భయాందోళనలో మండల ప్రజలు**

**నర్సంపేట ఆర్సి,డిసెంబర్ 28, తరంగాలు:**
ఒకవైపు చలి విజృంభిస్తుంటే... మరో వైపు పులి సంచరిస్తుండడం నల్లబెల్లి మండల ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుంది.నర్సంపేశట డివిజన్ నల్లబెల్లి మండలంలో రెండు రోజులుగా పులి సంచరిస్తున్నా ఇప్పటివరకు ఫారెస్ట్ అధికారులు పులి కోసం గాలిస్తూనే వున్నారు. కొండాపురం గ్రామంలో మొదటి ఆనవాళ్లు కనిపించినప్పుడు చూసిన ఫారెస్ట్ అధికారులు ప్రజలకు తగు జాగ్రత్తలు చెప్పున్నారు కానీ ఇప్పటివరకు పులి జాడ పట్టుకోలేదు. శుక్రవారం రోజు రుద్రగుడేం గ్రామంలో కనిపిస్తే గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇవ్వగా పాద ముద్రల ఆధారంగా పులి అని తెలియజేశారు. శనివారం ఉదయం పాల వ్యాన్ డ్రైవర్ రాజేందర్ పులి వల్లే నర్సయ్య పల్లి నుండి రుద్రగూడెం వైపు వెల్లిందనీ సోషల్ మీడియా లో వార్త వైరల్ అవ్వడం తో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురి అవుతున్నారు .రుద్రగూడెం ఆవాస గ్రామం అయిన పెద్ద తండాలో ఒక మహిళ పులిని చూసి భయం తో పరిగెత్తి గ్రామస్తులు కు చెప్పాగా గ్రామస్తులు భయం తో బెంబేలెత్తిపోయారు. ఫారెస్ట్ అధికారులు వచ్చి జాగ్రత్తలు చెప్పడమే జరుగుతుంది. నల్లబెల్లి మండల కేంద్రానికి సంబంధించిన ఎంపీడీవో కార్యాలయం పక్కకు ఉన్న పొలంలో కూడా పులి ఆనవాళ్లు కనిపించాయని సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు వాటిని చూసి ఈ ముద్రలు పులివి కాదని నిర్ధారణ చేశారు. ఏదేమైనాప్పటికీ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం వల్ల నిజమో అబద్ధమో తెలియక ఒక్కసారిగా మండల ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు అసలే గ్రామంలో వృద్ధులు,మహిళలు చిన్నారులు ఇంటి వద్ద ఉంటున్నారు ఇప్పటికైనా ఫారెస్ట్ అధికారులు ఆ పులుల జాడ పట్టుకొని వాటి భారీ నుండి మండల ప్రజలను కాపాడాలని స్థానికులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శనివారం ఉదయం రుద్రగుడెం గ్రామమైన పెద్ద తండాలో నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ పులి అడుగులను పరిశీలించి వాటి అడుగులు ఆధారంగా పులి స్థావరం తెలుసుకుంటామని అప్పటివరకు ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని పులుల భారీ నుండి రక్షించే చర్యలు తీసుకుంటామని తెలిపారు.రైతులు సాయంత్రం 5 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు రైతులు పంట పొలాల కు వెల్లొద్దని ఏసిపి రవి కిరణ్ తెలిపారు .

# బిజినెస్

## రూపాయి పతనం.. బెడిసికొడుతున్న ప్రయత్నాలు

**-రూపీ ఏ 85.80**
**-ఇంట్రాడేలో 53 పైసలు..చివర్లో 21 పైసల పతనం**



కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. దీంతో రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతున్న విలువ శుక్రవారం ఏకంగా పాతాళంలోకి జారుకున్నది. ఇంట్రాడేలో 85.80 స్థాయికి పడిపోయిన డాలర్-రూపీ ఎక్సేంజ్ రేటు పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వుబ్యాంక్ అన్ని అస్త్రాలను సంధించడంతో చివర్లో ఈ భారీ పతనాన్ని తగ్గించుకోగలిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా పుంజుకోవడం రూపాయి పతనానికి అడ్డుకట్టవేసింది. 85.31 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 53 పైసలు కుంగి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.80కి జారుకున్నది. సెంట్రల్‌బ్యాంక్ జోక్యంతో భారీ నష్టాల నుంచి కోలుకొని చివరకు 21 పైసల నష్టంతో 85.48 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 2, 2023న రూపాయి విలువ అత్యధికంగా 68 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే.

# థర్డ్-పార్టీ -పార్టీ యాప్స్‌పై పీపీఐలతో యూపీఐ పేమెంట్స్.. ఆర్బీఐ అనుమతి

థర్డ్-పార్టీ మొబైల్ అప్లికేషన్స్ ద్వారా ప్రీపెయిడ్ పేమెం ట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (పీపీఐ) వినియోగదారులు యూపీఐ లావాదేవీలను జరుపుకొనేందుకు ఆర్బీఐ శుక్రవారం అనుమతిచ్చింది. థర్డ్-పార్టీ యాప్స్ (ఫోన్‌పే వంటివి)ను వినియోగించి పూర్తిస్థాయి కేవైసీ కలిగిన పీపీఐ (స్మార్ట్ కార్డ్స్, గిఫ్ట్ కార్డ్స్, మెట్రో రైల్ కార్డ్స్, ఆన్‌లైన్ అకౌంట్స్, డిజిటల్ వ్యాలెట్స్ వంటివి) హోల్డర్స్ యూపీఐ పేమెంట్స్ చేయడం లేదా స్వీకరించడానికి వీలు కల్పిస్తున్నట్టు సెంట్రల్ బ్యాంక్ ఓ సర్క్యులర్‌లో స్పష్టం చేసింది. ప్రస్తుతం థర్డ్-పార్టీ యాప్స్‌తో తమ బ్యాంక్ ఖాతాలను అనుసంధానం చేసుకొని మాత్రమే యూపీఐ పేమెంట్స్‌ను కస్టమర్లు చేసుకోగలుగుతున్నారు.బెడిసికొడుతున్న ప్రయత్నాలు కరెన్సీ పతనాన్ని అడ్డుకోవడానికి చేస్తున్న ప్రయత్నాలు బెడిసికొడుతున్నాయి. దీంతో రోజుకొక కనిష్ఠ స్థాయికి పడిపోతున్న విలువ శుక్రవారం ఏకంగా పాతాళంలోకి జారుకున్నది. ఇంట్రాడేలో 85.80 స్థాయికి పడిపోయిన డాలర్-రూపీ ఎక్సేంజ్ రేటు పతనాన్ని అడ్డుకోవడానికి రిజర్వుబ్యాంక్ అన్ని అస్త్రాలను సంధించడంతో చివర్లో ఈ భారీ పతనాన్ని తగ్గించుకోగలిగింది. దేశీయ ఈక్విటీ మార్కెట్లు భారీగా



పుంజుకోవడం రూపాయి పతనానికి అడ్డుకట్టవేసింది. 85.31 వద్ద ప్రారంభమైన డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఇంట్రాడేలో 53 పైసలు కుంగి చారిత్రక కనిష్ఠ స్థాయి 85.80కి జారుకున్నది. సెంట్రల్‌బ్యాంక్ జోక్యంతో భారీ నష్టాల నుంచి కోలుకొని చివరకు 21 పైసల నష్టంతో 85.48 వద్ద ముగిసింది. గడిచిన రెండేండ్లలో ఒకేరోజు ఇంతటి స్థాయిలో పతనం చెందడం ఇదే తొలిసారి. ఫిబ్రవరి 2, 2023న రూపాయి విలువ అత్యధికంగా 68 పైసలు పడిపోయిన విషయం తెలిసిందే.

## మూడేండ్లలో 1.2 కోట్ల ఎలక్ట్రానిక్స్ కొలువులు.. తేల్చేసిన టీం లీజ్..!

వచ్చే మూడేండ్లలో (2027 నాటికి) దేశంలో ఎలక్ట్రానిక్ రంగంలో 1.2 కోట్ల ఉద్యోగాలు లభిస్తాయని ఓ అధ్యయనం తెలిపింది. అందులో 30 లక్షలు ప్రత్యక్షంగా, 90 లక్షల ఉద్యోగాలు పరోక్షంగా లభిస్తాయని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది. ప్రత్యక్ష ఉద్యోగ నియామకాల్లో సుమారు పది లక్షల మంది ఇంజినీర్లు, 20 లక్షల మంది ఐటీఐ సర్టిఫైడ్ నిపుణులు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్ రంగాల్లో నైపుణ్యం కలిగిన వారు రెండు లక్షల మందికి ఉపాధి లభిస్తుంది. నాన్ టెక్నికల్ ఉద్యోగాల్లో 90 లక్షల మందికి పరోక్ష ఉపాధి



లభిస్తుందని, తద్వారా దేశ ఆర్థిక వృద్ధికి తోడ్పాటునిస్తుందని టీం లీజ్ డిగ్రీ అప్రంటిస్ షిప్ నివేదిక పేర్కొంది.

# అజేయ శతకంతో రాణించిన నితీశ్ రెడ్డి

**మూడోరోజు ఆట ముగిసే సమయానికి భారత్ స్కోరు 358/9**
**తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా జట్టు 474 రన్స్‌కు ఆలౌట్**

మెల్‌బోర్న్ వేదికగా భారత్, ఆసీస్ నాలుగో టెస్టు మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న బాక్సింగ్ డే టెస్టు మూడోరోజు ఆట ముగిసింది. ఆట ముగిసే సమయానికి భారత జట్టు తొలి ఇన్నింగ్స్ లో 9 వికెట్లు కోల్పోయి 358 పరుగులు చేసింది. టీమిండియా బ్యాటర్లలో నితీశ్ కుమార్ రెడ్డి అజేయ శతకం (105 నాటౌట్)తో జట్టును ఆదుకున్నాడు. బౌలింగ్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్ (50)తో కలిసి 127 పరుగుల భాగస్వామ్యం అందించాడు. ఇక ఓవర్‌నైట్ స్కోర్ 164/5 తో మూడోరోజు ఆట ప్రారంభించిన భారత్‌కు రిషభ్ పంత్ (28), రవీంద్ర జడేజాను స్వల్ప



వ్యవధిలోనే పెవిలియన్‌కు పంపించి ఆసీస్ పైచేయి సాధించింది. దీంతో టీమిండియా 221 పరుగులకే 7 వికెట్లు పారేసుకుంది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన బౌలింగ్ ఆల్‌రౌండర్ సుందర్‌తో కలిసి నితీశ్ ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. భారత్‌ను ఫాలో-ఆన్ గండం నుంచి కాపాడడంతో పాటు భారీ స్కోర్ సాధించేలా చేశాడు. ఈ క్రమంలో తొలి టెస్టు సెంచరీ నమోదు చేశాడు. మరికొద్దిసేపట్లో ఆట ముగుస్తుందనగా వర్షం అంతరాయం కలిగించింది. ఎంతకూ వర్షం తగ్గకపోవడంతో అంపైర్లు ఆటను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. మూడోరోజు ఆట ముగిసే సమయానికి టీమిండియా 358/9 స్కోర్ చేసింది. క్రీజులో నితీశ్ కుమార్ రెడ్డి (105), మహ్మద్ సిరాజ్ (02) ఉన్నారు. ఆసీస్ కంటే భారత్ ఇంకా 116 రన్స్ వెనుకబడి ఉంది. ఆస్ట్రేలియా బౌలర్లలో ప్యాట్ కమ్మిన్స్, బొలాండ్ చెరో 3 వికెట్లు పడగొట్టగా.. స్పిన్నర్ నాథన్ లైయన్ 2 వికెట్లు తీశాడు. కాగా, ఆతిథ్య జట్టు తన తొలి ఇన్నింగ్స్‌లో 474 పరుగులకు ఆలౌట్ అయిన విషయం తెలిసిందే.

## విచిత్రమైన రీతిలో అవుటైన స్టీవ్ స్మిత్

మెల్ బోర్న్ టెస్ట్ ఆసక్తిగా మారింది. స్టీవ్ స్మిత్ అద్భుత సెంచరీతో భారీ స్కోర్ చేసిన ఆస్ట్రేలియా జట్టు.. తొలి రెండు రోజుల్లో ఆధిపత్యం చూపించింది. ఇక మొత్తంగా ఆసీస్ జట్టు తమ తొలి ఇన్నింగ్స్‌ను 474 పరుగులకు ముగించుకుంది. ఈ క్రమంలో తొలి ఇన్నింగ్స్ మొదలు పెట్టిన భారత్‌కు అప్పుడే రెండు కీలక వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో కూరుకపోయింది. మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్‌ల బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో నాలుగో టెస్టులో ఆస్ట్రేలియా దిగ్గజ బ్యాటర్ స్టీవ్ స్మిత్ విచిత్రమైన రీతిలో అవుటయ్యాడు. స్టీవ్ స్మిత్ %బీఐ+% టెస్ట్‌లో అద్భుతమైన ఆటతీరుతో సెంచరీ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఈ హై-వోల్టేజ్ ఆటతో తనలో ఇంకా క్రికెట్ మిగిలే ఉందని చూపిస్తూ.. 34వ సెంచరీతో పాటు ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించాడు. ఈ ఆసీస్ సీనియర్ బ్యాటర్ ఎంతో అద్భుతమైన సెంచరీ చేసినా.. చివరకు మాత్రం



ఊహించని విధంగా పెవిలియన్ చేరడం గమనార్హం. టీమిండియా బౌలర్ ఆకాష్ దీప్ బౌలింగ్‌లో . ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 115వ ఓవర్‌లో ఈ వింత ఔట్ చోటు చేసుకుంది. నాథన్ లియాన్‌తో కలిసి స్మిత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు ఈ ఘటన జరిగింది. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. లంచ్ విరామం తర్వాత రవీంద్ర జడేజా మిచెల్ స్టార్క్‌ను పెవిలియన్ చేర్చాడు. ఆ తర్వాత భారత కెప్టెన్ రోహిత్ శర్మ మరో ఎండ్ నుంచి ఆకాష్ దీప్‌ను రంగంలోకి దింపాడు. మ్యాచ్‌లో కీలకమైన సమయంలో రైట్ ఆర్మ్ పేసర్ ఆకాష్ దీప్ ఆసీస్ తరపున సెంచరీ ఇన్నింగ్స్ ఆడిన స్మిత్‌కు పెవిలియన్ బాట చూపించాడు. 128.5 కి.మీ.ల బ్యాక్-ఆఫ్-ది-లెంగ్త్ డెలివరీని అర్థం చేసుకోవడంతో విఫలమైన స్మిత్.. ఆఫ్ సైడ్ ద్వారా భారీ షాట్ ఆడేందుకు క్రీజ్ నుంచి బయటికి వచ్చాడు.

# స్పోర్ట్స్

## చరిత్ర సృష్టించిన సామ్ కోన్‌స్టాస్!



ఆస్ట్రేలియా అరంగేట్ర ప్లేయర్ సామ్ కోన్‌స్టాస్(65 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్స్‌లతో 60) చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్‌లో ఆసీస్ తరపున హాఫ్ సెంచరీ సాధించిన రెండో అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సామ్ కోన్‌స్టాస్.. అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెరుకు లేకుండా భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో మెల్‌బోర్న్ వేదికగా గురువారం ప్రారంభమైన నాలుగో టెస్ట్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టిన సామ్ కోన్‌స్టాస్.. అసాధారణ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెరుకు లేకుండా భారత బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఈ క్రమంలో 52 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 19 ఏళ్ల 85 రోజుల వయసులో కోన్‌స్టాస్ ఆసీస్ తరఫున హాఫ్ సెంచరీ సాధించాడు. ఇయాన్ క్రైగ్ 17 ఏళ్ల 240 రోజుల వయసులోనే హాఫ్ సెంచరీ సాధించి ఆసీస్ అతి పిన్నవయస్కుడిగా కొనసాగుతున్నాడు. భారత్‌పై అరంగేట్రంలోనే హాఫ్ సెంచరీ బాదిన పిన్న వయస్కుడిగా సామ్ కోన్‌స్టాస్ నిలిచాడు. పాకిస్థాన్ బ్యాటర్లు ముస్తాక్ మహమ్మద్, షాహిద్ అఫ్రిది మాత్రమే భారత్‌పై అరంగేట్ర మ్యాచ్‌ల్లో హాఫ్ సెంచరీలు నమోదు చేశారు. అయితే 20 ఏళ్ల లోపు వయసులోనే భారత్‌పై అరంగేట్ర మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ బాదిన బ్యాటర్‌గా సామ్ కోన్‌స్టాస్ నిలిచాడు.నాథన్ మెక్‌స్వీని స్థానంలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన సామ్ కోన్‌స్టాస్ అసాధారణ బ్యాటింగ్‌తో చెలరేగాడు. తొలి వికెట్‌కు 89 పరుగులు జోడించాడు.

MOVIES TIME

ఆదివారం 29 ,డిసెంబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper




# మార్కో తెలుగు ట్రైలర్ విడుదల

ఉన్ని ముకుందన్ కథానాయకుడిగా హనీఫ్ దర్శకత్వంలో రూపొందిన యాక్షన్ థ్రిల్లర్ 'మార్కో' ఇటీవల మలయాళంలో విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది. రూ.30కోట్లతో నిర్మించిన ఈ చిత్రం విడుదలైన వారంలో రోజుల్లోనే రూ.80కోట్లకు పైగా వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు లెక్కగట్టాయి. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. నూతన సంవత్సరం సందర్భంగా జనవరి 1న ఈ చిత్రం విడుదల కానుంది. తాజాగా చిత్ర ట్రైలర్ విడుదలైంది. యాక్షన్ సన్నివేశాలను పెద్ద పీట వేసినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది.

# బేబీ బంప్ ఫోటోలతో సామ్ హల్‌చల్



టాలీవుడ్ స్టార్ నటి సమంత గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన అందం, అభినయంతోపాటు నటనతో కోట్లాది మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. ఏమాయ చేశావే చిత్రంతో తెలుగు ఇండస్ట్రీకి పరిచయమైన ఈ సుందరి.. అతి కొద్ది రోజుల్లోనే స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. అనంతరం మంచి ఫామ్‌లో ఉండగానే టాలీవుడ్ నటుడు నాగచైతన్యను ప్రేమపెళ్లి చేసుకుంది. ప్రస్తుతం అతడితో విడాకులు తీసుకుని సింగిల్‌గా ఉంటోంది. ఈ క్రమంలో సమంతకు సంబంధించిన కొన్ని ఫొటోలు ప్రస్తుతం నెట్టింట షేక్ చేస్తున్నాయి. ఆ ఫొటోల్లో సామ్ బేబీ బంప్ తో కనిపించడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే, అవి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో రూపొందించినవిగా తెలిసింది. ఏఐ సాయంతో సమంత బేబీ బంప్ ఫొటోలను క్రియేట్ చేసి సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఇవి కాస్త వైరల్ కావడంతో నెటిజన్లు, అభిమానులు షాక్ అవుతున్నారు. నాగచైతన్యతో విడాకుల అనంతరం మాతృత్వాన్ని అనుభవించాలని ఉందంటూ సామ్ అప్పట్లో చెప్పుకొచ్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు బేబీ బంప్ ఫొటోలు చూసిన వారంతా ఈ విషయాన్నే గుర్తు చేసుకుంటున్నారు.



# మహేశ్‌బాబు మూవీలో ప్రియాంక చోప్రా

మహేశ్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో రానున్న ఓ చిత్రంలో ప్రియాంక చోప్రా ఛాన్స్ కొట్టేసింది. ఎంబి29'గా ఇది ప్రచారంలో ఉంది. ప్రస్తుతం సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్న చిత్రాల్లో ఇదీ ఒకటి. తాజాగా దీనికి సంబంధించిన కొన్ని అప్‌డేట్‌లు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటించనున్నట్లు గతంలో వార్తలు జోరుగా ప్రచారం అయ్యాయి. ఇప్పుడు మరో నటి పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ టాలెంటెడ్ హీరోయిన్ ప్రియాంక చోప్రా ఈ సినిమాలో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఆమెతో చర్చలు జరిపినట్లు టాక్ వినిపిస్తుంది. ఇందులో హీరోతోపాటు హీరోయిన్ పాత్రకు ప్రాధాన్యం ఉంటుందని ప్రియాంక అయితే ఆ పాత్రకు న్యాయం చేయగలదని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే ఆమెను తీసుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రియాంక కూడా ఈ సినిమాలో నటించేందుకు ఆసక్తిగా ఉన్నారట. ఈ పాత్ర కోసం ఇప్పటికే ఆమె ప్రిపరేషన్ కూడా మొదలుపెట్టారట. ఇక ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించిన అప్‌డేట్ కూడా సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. ఏప్రిల్ నుంచి ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. దీనికి




# పుష్ప-2 నుంచి షెకావత్ పాట విడుదల

అల్లు అర్జున్ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం 'పుష్ప 2 ది రూల్' సుకుమార్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో రష్మిక కథానాయిక నటించింది. డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపిస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే వరల్డ్ వైడ్‌గా రూ.1700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. అయితే ఈ మూవీ నుంచి ఫుల్ వీడియో సాంగ్‌లను ఒక్కొక్కటిగా వదులుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే 'పుష్ప రాజ్' సాంగ్‌తో పాటు 'దెబ్బలు పడతాయ్ రో.. దెబదెబ్బలు పడతాయ్ రో.. కిస్ కిస్ కిస్సిక్' సాంగ్‌లను విడుదల చేసిన చిత్రబృందం తాజాగా మూవీలో ఇంటర్వెల్ ముందు వచ్చే దమ్ముంటే పట్టుకోరా షెకావత్ పట్టుకుంటే వదిలేస్తా సిండికేట్ అనే సాంగ్‌ను విడుదల చేసింది. థియేటర్‌లో ఉర్రుతలు ఊగించిన ఈ సాంగ్ విడుదలయ్యింది.

Printed,Published by,Owened by GADDAM NAGARAJU & Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad RNI. NO TELTEL/2022/83463 & Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com